

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 107



విజయవాడ, గురువారం 17 - 7 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

కేంద్ర మంత్రివర్గంనుంచి ఉపప్రధాని శ్రీ మొరార్జీ రాజీనామా

ఆర్థికశాఖను ప్రధానమంత్రి స్వాధీనం చేసుకున్న ఫలితం

శ్రీమతి గాంధి చర్యకు రాజకీయ వర్గాల విస్తయం:ఇంకా అనేకమార్పులు జరిగేసూచన

న్యూఢిల్లీ, జూలై 16:

ఆర్థికమంత్రిత్వశాఖను తననుంచి తొలగించి ప్రధానమంత్రి స్వాధీనం చేసుకున్న కారణంగా ఉపప్రధాని మొరార్జీదేశాయ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను ఈ మధ్యాహ్నం ప్రధానమంత్రికి పంపారు. ప్రధాని చర్య తన ఆత్మగౌరవానికి సంబంధించిన వ్యవహారమని, ఉపప్రధానిగా కొనసాగడం కష్టమని శ్రీ మొరార్జీదేశాయ్ స్పష్టం చేశారు.

ఆర్థికశాఖను తమనుంచి తప్పించబడిన తీరును బట్టి ప్రధానమంత్రికి తమలో "విశ్వాసం లేద"ని వెల్లడి అవుతోందని ఆయన అన్నారు.

ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌నుంచి ఆర్థికమంత్రిత్వశాఖను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్వీకరించినటు తెలియవచ్చింది. శ్రీ మొరార్జీ ఉపప్రధాని పదవిలో కొనసాగవచ్చునని ఆమె సూచించినట్లు కూడా తెలుస్తున్నది.

శ్రీమతి ఇందిరాగాంధి నేడు శ్రీ మొరార్జీదేశాయ్‌ని కలుసుకుని పై విషయాన్ని తెలియజేశారు. "ఉపప్రధాని పదవిలో మీరు కొనసాగవచ్చు"అని శ్రీమతి గాంధి శ్రీ మొరార్జీని కోరినట్లు తెలియవచ్చింది.

ఆర్థిక మంత్రిత్వ శాఖను ప్రస్తుతానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధియే నిర్వహిస్తారు.

రాష్ట్రపతిభవన్ ప్రకటన

రాష్ట్ర పతిభవన్ నుంచి ఈ క్రింది ప్రకటన వెలువడింది. "శ్రీమతి ఇందిరాగాంధి ప్రస్తుతం నిర్వహిస్తున్న అణుశక్తి, ప్రణాళికా మంత్రిత్వ శాఖలతోపాటు ఆర్థిక శాఖను కూడా నిర్వహించాలని ప్రధానమంత్రి యాచించ నందున రాష్ట్ర పతి ఆమోదించారు.

బెంగుళూరులో ఎ. ఐ. సి. సి. సమావేశం ముగిసిన కొద్ది రోజులలోనే ఆకస్మికంగా, ఆశ్చర్యకరమైన పరిణామాలు సంభవించడం పట్ల రాజకీయ వర్గాలవారు ఆందోళనచెందుతున్నారు.

రాష్ట్ర పతి పదవికి కాంగ్రెసు అభ్యర్థిని

(మిగతా 2 వ పేజీలో)

ఇందిర. మొరార్జీల మధ్య రాజీచేయటానికి చవాన్ కృషి

న్యూఢిల్లీ, జూలై 16: శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ మొరార్జీదేశాయ్‌ల మధ్య సామరస్య సాధనకై తాముకృషి చేస్తున్నట్లు దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు.

ఈ సందర్భంలో తాము కొందరిని కలుసుకొని చర్చలుజరిపినట్లు ఆయన అన్నారు.

ఆర్థిక శాఖను తిరిగి శ్రీ దేశాయ్‌కి అప్పగించే అవకాశం లేదని శ్రీ చవాన్ సన్నిహిత వర్గాలవారు అన్నారు.

అయితే ఆర్థిక శాఖ లేకుండా శ్రీ దేశాయ్ ఎలా ఉపప్రధానిగా కొనసాగగలరో తెలియటం లేదు.

శ్రీ దేశాయ్ రాజీనామా పత్రాన్ని ప్రధానికి పంపిన తరువాత శ్రీ చవాన్ శ్రీమతి గాంధితో టెలిఫోన్‌లో మాట్లాడుతూ ఆయన రాజీనామాను తొందరపడి ఆమోదించవలదని కోరినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ అగ్ర నాయకులు యీ పరిస్థితిపై నిర్ణయం గైకొనేవరకు ప్రధాని యీ సమస్యపై తుదినిర్ణయం చేయరాదని ఆయన ప్రధానిని కోరారు.

ఈ సూచనకు ప్రధాని సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

మొరార్జీని ఉంచేందు ప్రధానమంత్రి కృషి

న్యూఢిల్లీ, జూలై 16: కేంద్రమంత్రి వర్గంనుంచి రాజీనామా చేయవద్దని శ్రీ మొరార్జీదేశాయ్‌ని ఒప్పించేందుకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేటి రాత్రి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

తాత్కాలిక రాష్ట్రపతి పదవికి, ఉపరాష్ట్రపతిపదవికిరాజీనామా

నూతన ఆర్థిక విధాన ప్రకటన సంభవం

న్యూఢిల్లీ, జూలై 16: శ్రీ మొరార్జీదేశాయ్ నుంచి ఆర్థికశాఖను ఆకస్మికంగా తొలగించిన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నూతన ఆర్థికవిధాన ప్రకటన ఏదైనా చేయవచ్చునని రాజధానిలో ఈ మధ్యాహ్నం ఊహాగానం బయలుదేరింది.

కొత్తగా ఏదైనా చర్యతీసుకోదలిస్తే, దానిని అమలుపరిచేందుకు ఒక ఆర్డినెన్స్ జారీ కావచ్చునని కూడా అనుకుంటున్నారు.

వి. వి. గిరి నిర్ణయం: ప్రధానమంత్రికి వెల్లడి: అటార్నీ జనరల్ సలహాకోసం నిరీక్షణ

న్యూఢిల్లీ, జూలై 16,

ఉపరాష్ట్రపతి, తాత్కాలిక రాష్ట్రపతి పదవులకు తాము రాజీనామా చేయదలచినట్లు తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి నేడు తెలియజేశారు.

రాష్ట్రపతి పదవికి జరుగనున్న ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నప్పుడే, తమ ప్రస్తుత పదవులకు రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు శ్రీ గిరి శ్రీమతి గాంధికి తెలియజేశారు.

ప్రధానమంత్రి ఈ మధ్యాహ్నం రాష్ట్రపతి భవనంలో తమను కలుసుకోనడానికి వచ్చి

(మిగతా 2 వ పేజీలో)

అపోలో-11 దిగ్విజయంగా భూకక్ష్యలోప్రవేశం

చంద్రమండలానికి మానవుని యాత్ర ప్రారంభం: సోమవారానికి గమ్యం చేరిక

కేప్‌కెనడీ జూలై 16:

చరిత్రాత్మకం కానున్న అపోలో-11 చంద్రమండలయాత్ర అనుకున్న ప్రకారం ప్రారంభమైంది. భారతీయ కాలమానప్రకారం బుధవారం రాత్రి 7 గంటల రెండు నిముషాలకు అపోలో-11 ను తీసుకొని బయలుదేరిన రాకెట్ అంతరిక్షంలోనికి దీటుకుంటూ భూకక్ష్యలోకి ప్రవేశించింది.

గ్రీన్విచ్ కాలమాన ప్రకారం మధ్యాహ్నం 1—32 నిమిషాలకు అపోలో—11 జైత్రయాత్ర ఆరంభమైంది. మానవుడు కలలుగన్న చంద్ర మండల లక్ష్యం కేసి యిది పురోగమించింది. తొలదశ అయిన భూమి కక్ష్యలో ప్రవేశించటం ఫలితాన్ని జరిగింది.

అపోలో- 11 ప్రయోగం జరగంగానే నాసాలోనుంచి కేప్టన్ ఆర్మ్‌స్ట్రాంగ్ "వేంపరి యైన దిక్కుగానే పురోగమిస్తున్నామ:నిఅంతా సవ్యంగా ఉన్నది" అని సందేశం పంపించారు. సాటర్న్—5 రాకెట్ భూగోళ చరిత్రలో తొలిసారి చంద్ర మండలంపై 'కాలూనా' నున్న సాహస మానవులతో అపోలో—11ను తీసుకుని కళ్లు మిరుమిట్లు గొలిపే తెల్లని నారింజరంగు గల పొగలు చిమ్ముతూ భూనభోంతరాళం దద్దరిల్లగా నిర్దిష్ట కాల మాన ప్రకారం యుక్కడినుంచి 9—32 నిమిషాలకు (ఉదయం) పైకి దూసుకుపోయింది. ఆ వెంటనే 'నాసా' అధికారులు "అంతాసవ్యంగా జరిగింది అని ప్రకటించారు.

చంద్రమండల యాత్రికత్రయం

నీల్‌ఆర్మ్‌స్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్డ్రిన్, మైకేల్ కోలిన్స్‌లు ముగ్గురు అద్భుతమైన

(మిగతా 2 వ పేజీలో)

నేడే విడుదలు!
ఉదయం ఆటతో ప్రారంభం

శ్రీ సారథీ స్టూడియోస్ వారి

ఆత్మీయులు

సంగీతం: రాజేశ్వరరావు * దర్శకత్వం: వి. మధుసూదనరావు * ఫొటోగ్రఫీ: సెల్వరాజ్
నిర్మాత: దుక్కిపాటి మధుసూదనరావు బిఏ



మిషనరీ అమ్మకము

"మోడీ" యంత్రములు-అనేకరకములైన వస్త్రములు ప్రకారము, ప్రారంభములో డబ్బు చెల్లించే అవసరం లేకుండానే పిడుగయ్యేడ్ల బాలురులో— నెలకు / మూడు వెంకటు / అరు వెంకటు / సంవత్సరమునకు వాయిదాలపై చెల్లించే యేర్పాటుతో—అస్థిపంజరాలు లేకుండా బ్యాంకు పత్రి రేటుకు—వ్యక్తిగతమైన పరిచయాలు లేకుండా, పత్రి లేకుండా, మీరు కంపెనీకి వెళ్లించేట్లు లేకుండా, వెల్డింగ్ ట్రాన్సఫార్మర్లు, డ్రిల్లింగులు, గ్రైండర్లు, లాథులు, కటింగు, బాండ్‌సా, యంత్రము మీద యాక్టర్ పద్ధతిపై పొందండి. శ్రేష్ఠమైనది, పరిపూర్ణమైనది, వేరొకంటి మెషీనులు పట్టిణ యాండియా యాలదలతట పనిచేయుచున్నవి. అయిదు ఏండ్ల గ్యారంటీ యిచ్చబడును. ఉచితంగా యంత్రములు పనిచేయుచూపబడును. వెంటనే రెకమెండ్ యివ్వబడును.

MODI AGENCY, 28/A/2, Post office Street, Madras—1.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ఎంట్రెన్స్ పరీక్షలు నోటిఫికేషన్

తెలంగాణా ప్రాంతములో ఎస్. ఎస్. సి., హెచ్. ఎస్. సి., హెచ్. ఎస్. / ఎం. సి., మరియు పి. యు. సి. పరీక్షలకు 1969 డిశెంబర్ / జూన్ నెలలందు హాజరు కావలసియున్న అభ్యర్థులకొరకై యీ యూనివర్శిటీ ప్రవేశ పరీక్ష నడుపగలరని యీ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ఈ పరీక్షలు పైనెల మొదటి భాగములో ఒక్కొక్క వర్గమునకు విడివిడిగా అభ్యర్థులకు, తరువాత పెద్దకోర్సులకు తాత్కాలికముగా ప్రవేశము యిచ్చుటకై (అనగా ఇంటర్మీడియెట్, ప్రీ యూనివర్శిటీ మరియు మూడు యేండ్ల డిగ్రీ కోర్సులకు వరునగా) యీ యూనివర్శిటీ ప్రాంతమునందు జరుపబడును. ఈ పరీక్షలందు నాలుగు పరీక్షా పత్రము లుండును. అందులో ఒకటి ఇంగ్లీషు (జనరల్). పరీక్షా కేంద్రములు—(1) ఎస్. వి. యూనివర్శిటీ కాలేజి తిరుపతి; (2) గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజి కర్నూలు.

ఈ ప్రవేశ పరీక్షలకు హాజరుకాగోరు అభ్యర్థులు తమ దరఖాస్తులను (తెల్ల కాగితము మీద) యీ క్రింది వివరములతో రిజిస్ట్రారు, ఎస్. వి. యూనివర్శిటీ, తిరుపతి వారికి తేది 23 జూలై 1969 నాటికి లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను.

(1) అభ్యర్థి పేరు
(2) పుట్టిన తేదీ
(3) తండ్రి లేక సంరక్షకునిపేరు, అడ్రసు
(4) 1968—69 లో అభ్యర్థి చదివిన స్కూలు లేక కాలేజి.
(5) 1968—69 లో అభ్యర్థి చదివిన తరగతి మరియు సబ్జక్టులు
(6) ప్రత్యుత్తరములు పంపవలసిన అడ్రసు.
(7) ఎన్నుకొన్న కేంద్రము
(8) అభ్యర్థి సంతకము.

ఎస్. వి. యూనివర్శిటీ శాఖకు (ఎగ్జామినేషన్ ఆఫీసర్ — ఎంట్రెన్సు ఎగ్జామినేషన్ ఫీ) స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాయందు రు. 10/—పరీక్ష ఫీజు క్రింద జమకట్టవలెను. ఈ చలానాను దరఖాస్తుకు జతపర్చవలెను.

ఫీలున్నయెడల, ట్రాన్స్‌ఫరు సర్టిఫికేట్లు కూడా దరఖాస్తులతో జతపర్చి పంపవలెను. అట్లు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్లు పంపుటకు వీలు లేనియెడల, అట్టి సర్టిఫికేట్లను తమ తరగతి టీచర్లు లేక గజిటెడ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు లేక ఆయా డి. ఇ. ఒ. ల వద్ద పొంది దరఖాస్తులతో పంపవలెను. ఇట్టి సర్టిఫికేట్లు కూడా పొందుటకు వీలు లేనియెడల, అభ్యర్థులు తమ దరఖాస్తులను అట్టి సర్టిఫికేట్లు లేకుండానే పంపవచ్చును.

ఈ ఎంట్రెన్సు పరీక్ష ద్వారా యివ్వబడు ప్రవేశములు పూర్తిగా తాత్కాలికమైనవి. ఇందును సంబంధించిన అధికారులచే పరిశీలనకు పబ్లిక్ / యూనివర్శిటీ పరీక్షలు జరుపబడినవుడు అభ్యర్థుల ఆ పరీక్షలందు ఉత్తీర్ణులైనయెడలనే, వీరిని శాశ్వతమైనవిగా చేయబడును.

అభ్యర్థులు తమ దరఖాస్తులలో, తమ పాస్‌పోర్టు సైజు ఫోటోలను రెండేసి, గజిటెడ్ ఆఫీసరుచేగాని లేక విద్యాసంస్థ అధికారిచేగాని అటెస్ట్ చేయించి, మరియు స్వంత అడ్రసుగల కవరును జతపర్చి పంపవలెను.

కే. వి. వి. సుబ్బరాజు,
రిజిస్ట్రారు.

అంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు
టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు యీ క్రింది సంతకముదారుచే సీల్డు టెండర్లు పంప కోరబడుచున్నవి.

వరుస నెంబరు	పని వివరములు	పని సుమారు విలువ	చెల్లించవలసిన ధరావతు
1.	కడప సబ్‌స్టేషన్‌నందలి 220 కే.వి. ఎక్స్‌టెన్షన్ పనులకై కేబిల్ ట్రెంచీలు నిర్మించు పని.	రు. 1,10,000/—	రు. 2,750/—

మనియార్డరుగా లేక లోబోముగా (తిరుగులేనిదారు) చీఫ్ అకౌంటెంటు, ఆఫీసు ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజినీరు, టి. ఎల్. సి. సర్కిల్, కడప, ఆంధ్రప్రదేశ్ వారికి టెండర్ డాక్యుమెంట్ల సెట్టు ఖరీదుక్రింద రు. 17—55 చెల్లించి పూర్తి వివరములు గల స్పెసిఫికేషన్ పొందవచ్చును.

టెండర్లు అమ్ముటకు కడపటి తేదీ : 26—7—69
టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ : 30—7—69 మ. 3 గంటలు
టెండరు తెరుచు తేదీ : 30—7—69 సా. 4 గంటలు.

టి. కనకి రాజు,
సూపరింటెండింగ్ ఇంజినీరు
టి. ఎల్. సి. సర్కిల్, కడప.

సి. నెం. 221.
సంతకం : "TRALICON"

రక్షణం

మా తండ్రిగారు
శ్రీ మద్దాలి జగన్నాథరావుగారు
తేదీ 8-7-69 న దివంగతులైనారు.
తేది 22-7-69న పెద్దకర్మ
పునాదిపాడులో జరుగును
ఇట్లు కుమారుడు, మద్దాలి బాబూరాజా వెంకట కృష్ణారావు
పునాదిపాడు తేది 15—7—69

బాపట్ల మునిసిపాలిటీ
టెండరు నోటీసు

బాపట్ల మునిసిపాలిటీలో ఈ దిగువ తెలిపిన వివరముల ప్రకారము మునిసిపల్ యేరియాలో గల ఇండ్ల తలుపులమీద నలుపు రంగుపై తెలుపు అక్షరములు ఎనామిల్ పెయింటులో వేయుటకు శ్రేష్ఠతగిరిచే గాని వారి అనుమతి పొందినవారిచేగాని నీలు చేసిన టెండర్లు 24—7—69 సాయంత్రం 4 గంటలవరకు కోరబడుచున్నవి. అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు పదరు నీల్లు టెండర్లు అప్పటికి హాజరు అయిన టెండరుదార్లలేక వారి ఏజంట్ల సమక్షమున సెక్రటరీగాని లేక వారి అధికారము పొందిన వారిచేగాని తెరవబడును.

టెండరుదార్లు రు. 200—00 లు సెక్యూరిటీక్రింద డబ్బు మునిసిపల్ ఖజానాలో చెల్లించి రశీదు టెండరుకు జతపరచవలయును. ఏ టెండరుగాని ఏకారణములేకయే నిరాకరించవచ్చును.

1. తలుపు చెక్కమీద నలుపు రంగుపై తెలుపు అక్షరములు ఎనామిలు పెయింట్లతో ప్రతి అక్షరము 1.3 సెం. మీ మందము 6.5 సెం. మీ ఎత్తు $\frac{1}{2}'' \times 2\frac{1}{2}''$) ఉండునట్లు వేయవలయును. నెంబర్లు వేయవలసిన ఇండ్ల సంఖ్య సుమారు 7000 లు వుండును. ఇతర వివరములు ఆఫీసు పనివేయు కాలములో కార్యదర్శిగారియందు పొందవచ్చును.

(సం) యస్. వి. సుబ్బారావు,
బాపట్ల తేది 11—7—69 | సెక్రటరీ

తిరుమలతిరుపతి దేవస్థానములు
తిరుపతి

తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానమునందు 23-8-69 తేదీనుండి 25-8-69 తేదీ వరకు పవిత్రోత్సవము జరుపబడును.

తిరుమల తిరుపతి దేవస్థానములవారు తిరుమల దేవస్థానమునందు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి వార్షిక పవిత్రోత్సవము తేదీ 23—8—69 నుండి తేదీ 25—8—69 వరకు జరుపుచున్నారు. తేదీ 22—8—69 నాటి రాత్రి అంకురార్పణతో ఈ ఉత్సవం ప్రారంభమగును. ఈ ఉత్సవమును శాస్త్రీయ మరియు సంప్రదాయ పద్ధతుల పైన హోమములు, వేదపఠనములు వగైరాలతో నడుపబడుచూ విగ్రహములకు పట్టువస్త్రములతో, పవనమైన పవిత్రములు అలంకరించెదరు.

ఈ ఉత్సవంలో పాల్గొనదలచిన గృహస్థుల ఆర్జితము మొత్తము రు. 1500 (వెయిన్ని అయిదు వందల రూపాయలు) మాత్రము చెల్లించిన ఎడల ఇందుకు అనుమతి పొందగలరు. ఆర్జిత పవిత్రోత్సవ గృహస్థులకు మొదటి తరగతి బ్రహ్మోత్సవ గృహస్థులకువలె గౌరవ మర్యాదలు చూపి ప్రసాదములు వగైరాలు ఇవ్వబడును. ఈ ఉత్సవ కాలములో రు. 63 (అరువది మూడు రూపాయలు) చెల్లించి గృహస్థులు తిరుచి ఉత్సవము మాత్రము జరుపుకొనవచ్చును. ఈ మూడు దినములందు, మరియే ఇతర ఉత్సవములుగాని మరియు వాహనసేవలు గాని జరుపబడవు.

ఎస్ మునిస్వామినాయుడు,
ఫార్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

హైకోర్టులో చెన్నారెడ్డి ప్రభృతుల హాజరుపై సుప్రీంకోర్టు స్టే

రాష్ట్రప్రభుత్వం అప్పీలుదరఖాస్తువాయిదా

న్యూఢిల్లీ, జులై 16: తెలంగాణా ఆందోళన సందర్భంగా రాజమండ్రి జైలులో నిర్బంధింపబడిన డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ, మరి 22 మంది యితర నాయకులను జులై 21 న కోర్టులో హాజరుపరచవలసిందని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీచేసిన ఉత్తర్వుపై సుప్రీం కోర్టు నేడు తాత్కాలిక స్టే మంజూరు చేసింది.

డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతుల హెబియస్ కార్పస్ అర్జీల విచారణ సందర్భంగా వారిని జులై 21 న లేదీనకోర్టులో హాజరు పర్చాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించి వున్నది.

నిర్బంధితులను కోర్టులో హాజరు పర్చనవసరం లేకుండా చేయవలసిందని దరఖాస్తు

(మిగతా 4 వ పేజీలో)

వి. వి. గిరి నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

నప్పుడు శ్రీ గిరి తమ నిర్ణయాన్ని ఆమెకు తెలియజేశారు.

అత్యుత్తమమైన ప్రజాస్వామ్య సంప్రదాయాలకు, తాము నిర్వహిస్తున్న ఉన్నత పదవి హుందాతనానికి అనుగుణంగా తాము ఈ చర్య తీసుకుంటున్నట్లు శ్రీ గిరి శ్రీమతి గాంధికి చెప్పారు.

రాష్ట్రపతి పదవికి జరుగనున్న ఎన్నికలలో తాము ఒక అభ్యర్థిగా నిలువనున్నట్లు శ్రీ గిరి ఇదివరకే ప్రకటించారు.

రాష్ట్రపతి పదవిలో ఉన్నవారు ఒకరు ఇలా ఈ రెండు పదవులకు రాజీనామా సమర్పించదలచడమన్నది దేశ రాజ్యాంగ చరిత్రలోనే అపూర్వమైన విషయం. ఈ సందర్భంలో అనుసరించవలసిన పద్ధతులనుగూర్చి అటార్నీ—జనరల్ సలహా పొందుతున్నారని తెలియవచ్చింది.

అటార్నీ—జనరల్ సలహా అందిన వెంటనే రాష్ట్రపతి పదవికి తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలోగా శ్రీ గిరి తమ పదవులకు రాజీనామా ఇస్తారు.

శ్రీమతి గాంధి శ్రీగిరితో ఈ మధ్యాహ్నం సుమారు 15 నిముషాలు చర్చలు జరిపారు. రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసనున్న శ్రీ నీలం సంజీవ రెడ్డితో పోటీ చేయాలని శ్రీగిరి నిర్ణయించుకున్న దరిమిలా ప్రధానమంత్రి ఆయనను కలుసుకుని మాట్లాడటం ఇది రెండవసారి.

ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా ఇవ్వదలచినట్లు పేర్కొంటూ, శ్రీ గిరి శ్రీమతి గాంధికి ఒక లే అందజేసినట్లు తెలిసింది.

శ్రీ గిరి రాజీనామా చేసిన తరువాత భారత ప్రధాన న్యాయమూర్తి రాష్ట్రపతి పదవీ బాధ్యతలను స్వీకరిస్తారు.

శ్రీ గిరి తమ రాజీనామా పత్రాన్ని ఎవరికి వ్రాయాలో తెల్పి చెప్పేందుకు రేపు ఉదయం ఆయనను కలుసుకోవలసిందిగా అటార్నీ జనరల్ శ్రీ నిరేన్‌డేని కోరడం జరిగింది.

రాజ్యాంగంలో ఉన్న ఏర్పాటు మేరకు రాష్ట్ర పతి రాజీనామా చేసినప్పుడు ఆయన తమ రాజీనామా పత్రాన్ని ఉప రాష్ట్ర పతికి, ఉపరాష్ట్ర పతి రాజీనామా చేసినప్పుడు ఆయన తమ రాజీనామా పత్రాన్ని రాష్ట్ర పతికి అందజేయాలి.

ఇప్పటి మారిగా కేవలం తాత్కాలిక రాష్ట్ర పతి మాత్రమే ఉండి, ఉపరాష్ట్ర పతి లేని అవాంతర పరిస్థితిని రాజ్యాంగ నిర్మాతలు వూహించలేదు.

అటార్నీ—జనరల్ శ్రీ నిరేన్ డే రేపు ఉదయం శ్రీ గిరిని కలుసుకుని, ఆయన రాజీనామా సమర్పణను సంబంధించిన విషయాలపై సలహా ఇవ్వగలరని భావించబడుతోంది.

కాంగ్రెసేతర పక్షాలకు కరుణానిధి లేఖ

రాష్ట్రపతి ఎన్నిక సమస్యపై ఒక నిర్ణయానికి వచ్చే నిమిత్తం ఆగస్టు 1వ తేదీన మద్రాసులో జరుగనున్న అఖిలపక్ష సమావేశానికి హాజరు కావలసిందని కోరుతూ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీఎం. కరుణానిధి కాంగ్రెసేతర పక్షాల నాయకులకు వ్రాశారు.

రాష్ట్రపతి ఎన్నిక పార్టీ రాజకీయాలకు అతీతంగా జరగవలసి సత్సంప్రదాయాన్ని వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ తన అభ్యర్థిని దాదాపు ప్రకటించడం పట్ల శ్రీ కరుణానిధి తమ లేఖలో విచారం వ్యక్తం చేశారు.

ప్రతిపక్షాలు నిర్మాణాత్మక భవిష్యత్కాలంలో దేశశ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని తమ అభ్యర్థిని నిర్ణయించుకోవాలని కూడా ఆయన పేర్కొన్నారు.

శ్రీ కరుణానిధి ఈ దిగువ నాయకులకు లేఖలు వ్రాశారు: శ్రీ ఎస్. జి. రంగా స్వతంత్ర, శ్రీ ఎ. బి. వాజిపాయ్ జనసంఘం, ఎస్. ఎ. డాంగే సి. పి. ఐ., శ్రీ కర్పూరీఠాకూర్ ఎస్. ఎస్. పి., అధ్యక్షుడు, శ్రీజార్జి ఫెర్నాండెజ్ ఎస్. ఎస్. పి. కార్యదర్శి, శ్రీ ఎ. కె. గోపాలన్ సి. పి. ఐ. ఎం., శ్రీ ఎస్. ఎస్. త్రిపాఠి పి. ఎస్. పి., శ్రీ ప్రదీప్ కుమార్ చౌదరి ఆర్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి, శ్రీ ప్రభాకర్‌వీర్‌శాస్త్రి బి. కె. డి., శ్రీ జె. బి. కృపలాని ఇండి, మహమ్మద్ ఇస్మాయిల్ ముస్లిం లీగ్ అధ్యక్షుడు, ఇబ్రహీం సులేమాన్ సేట్ ముస్లిం లీగ్ ప్రధాన కార్యదర్శి, శ్రీ అజయ్‌ముఖర్జీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, శ్రీ జ్యోతిబాసు పశ్చిమబెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ కేరళ ముఖ్యమంత్రి, శ్రీ పి. ఆర్. కురుప్ జి. ఎస్. పి.,

సంజీవరెడ్డికి ప్రధాని మద్దతు

న్యూఢిల్లీ, జులై 16: రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ సంజీవరెడ్డిని ఎన్నికి చేస్తూ పార్లమెంటరీ బోర్డుతీసుకున్న నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేటిసాయంకాలం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఎలాంటి అవరోధాలు లేకుండా తాము సమర్థించుగలమని ఆమె చెప్పారు

ప్రధానితో జగ్జీవన్‌రామ్, సంజీవ్ చర్చలు

న్యూఢిల్లీ, జులై 16: శ్రీయుతులు జగ్జీవన్‌రామ్ డి. సంజీవయ్య ప్రధానమంత్రిని కలుసుకుని సమాలోచనలు జరిపారు.

ప్రధాని చర్యపట్ల నిజలింగప్ప, ఎస్. కె. పాటిల్ ఆశ్చర్యం

కామరాజ్ వ్యాఖ్యానం: మొరార్జినుంచి ఆర్థికశాఖ తొలగింపుపై ప్రముఖుల వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జులై 16: కేంద్ర ఆర్థిక శాఖను ఉపప్రధాని నుండి ప్రధాని శ్రీమతి గాంధి స్వీకరించటం, తత్ఫలితంగా ఉపప్రధాని పదవికి శ్రీ మొరార్జి దేశాయ్ రాజీనామా చేయటం పంచుటలు తమకు ఆశ్చర్యం కలిగిస్తున్నవని, శ్రీ కామరాజ్ యీ పంచుటలపై ఎటువంటి వ్యాఖ్యానం చేయలేదు. కాంగ్రెస అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, ఈ సంఘటనలు తమకు దిగ్భ్రాంతి కలిగిస్తున్నవని శ్రీ ఎస్. కె పాటిల్ నేడు ప్రకటించారు

హైదరాబాదులోని బేగంపేట విమానాశ్రయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు విలేకరులతో ప్రసంగిస్తూ, ఢిల్లీ వెళ్లి పరిస్థితిని పరిశీలించి తాము పార్లమెంటరీ బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయ గలమని కూడా శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

ఈ చర్యలు తీవ్రతరమైనవి కావా అని ఒక విలేకరి అడుగగా, తీవ్రతర విషయం ఎలావున్నా యిని అనుకోని సంఘటనలని, శ్రీ నిజలింగప్ప అన్నారు.

శ్రీ దేశాయ్ రాజీనామా వలన దేశంలో తీవ్రమైన రాజకీయ సంక్షోభం ఏర్పడలేదా అని యు. ఎస్. ఐ. విలేకరి అడుగగా, రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొన వలసి ఉన్నదని అని శ్రీ నిజలింగప్ప అన్నారు. రాజకీయ సంక్షోభం అంటే తమకు భయంలేదని కూడా ఆయన అన్నారు.

ఆయనతో కూడా ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చమత్కారంగా, శ్రీ నిజలింగప్ప ఎన్నో సంక్షోభాలను చూశారనీ, అవి ఎంత తీవ్రమైనప్పటికీ పరవాలేదనీ అన్నారు.

వ్యాఖ్యపై కామరాజు రాకరణ

మద్రాసు, జూలై 16 : ఆర్థిక శాఖకు శ్రీమతి గాంధి స్వీకరించటం, తత్ఫలితంగా శ్రీ దేశాయ్ ఉపప్రధాని పదవికి రాజీనామా చేయటంపై వ్యాఖ్యానించటానికి మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిరాకరించారు.

పాటిల్ వ్యాఖ్య

బొంబాయి, జులై 16 : శ్రీ మొరార్జి దేశాయ్‌ని ఆర్థిక మంత్రి పదవినుంచి ప్రధాని తప్పించినట్లు తెలియగానే " ఈ వార్త దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. శ్రీ దేశాయ్ అభిప్రాయంకోసం మనం వేచి చూడాలి." అని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. కె. పాటిల్ పేర్కొన్నారు.

దేశంలో బ్రహ్మాండమైన సంక్షోభం ఏర్పడుతున్నదని తాను భావిస్తున్నానని శ్రీ పాటిల్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి కాంగ్రెస్ నాయకత్వం సమావేశమై చర్యలు నిర్ణయించవలసి వున్నదని ఆయన చెప్పారు.

మంత్రివర్గం నుంచి రాజీనామాచేయాలని 'మొరార్జి భాయ్ నిర్ణయించుకోవడం సహ

(మిగతా 4 వ పేజీలో

మన రాష్ట్రం-మహబూబ్‌నగర్ స్టేషనులమధ్య

వంతెన పేల్చివేతకు పన్నాగాలు

దక్షిణ మధ్య రైల్వేకు చెందిన సికింద్రాబాద్ - డోర్నాకల్ సెక్షనులో మరియు మహబూబ్‌నగర్ స్టేషనుల మధ్య ఒక వంతెన పేల్చివేతకు నేటి ఉదయం ప్రయత్నం జరిగినట్టు యిక్కడి రైల్వేవర్గాల ద్వారా తెలుస్తున్నది.

వంతెనపై అల్లరి మూకలు డైనమైట్ పేల్చినపుడు కొంత కుట్టు దుపని, రాళ్ళు పేరిపోయాయి. అల్లరిమూకలు తెలంగాణా ఆందోళన కారులని అనుమానిస్తున్నారు. సికింద్రాబాద్‌నుంచి 67 కిలోమీటర్లు దూరంలో ఆ వంతెన ఉంది.

గస్తీ తిరుగుతున్న ఒక గ్యాంగ్‌మన్ ఈ విషయం కనుగొని వెంటనే పర్మినెంటుపే ఇన్‌స్పెక్టరుకు తెలియజేశారు. ఆయన తనిఖీ చేసి మార్గం కొంత సరిగా లేదనుకున్నారు. రైల్వే ఇంజినీర్లు అక్కడకు హుటాహుటిని వెళ్లారు. వంతెనకు అవసరమైన మరమ్మతులు సాగుతున్నాయి.

ప్రేలుడు ప్రమాదం కారణంగా సికింద్రాబాద్—డోర్నాకల్ పాసింజరును మహబూబ్‌నగర్ వద్ద గం. 1—30 నిముషాలు గూడ్సు రైలును గం. 3—15 నిలు నిలుపుదలచేశారు.

ఆలంపూర్‌రోడ్డు—కర్నూలు స్టేషనుల మధ్య నిన్న ఫిష్‌ప్లేట్‌లు తొలగించారు. పరితంగా పాసింజరు రైలును గంట 10 నిముషాలు ఆపు చేశారు. రాయపేట సిరిపూర్ రైల్వే స్టేషన్‌మధ్యబందలుఉంచారు. గతరాత్రితీగలు కత్తిరించారు. కమ్యూనికేషన్లు దెబ్బతిన్నాయి.

శ్రీ గుర్నాంసింగ్ పంజాబ్ ముఖ్యమంత్రి, శ్రీ ఆర్. ఎస్. సింగ్‌దేవ్ ఒరిస్సా ముఖ్యమంత్రి, శ్రీ ఫరూక్‌అలీఖాన్ పుదుచ్చేరి ముఖ్యమంత్రి, సంత్‌ఫతేసింగ్ అకాలీదళ్ నాయకుడు.

శ్రీ కరుణానిధి స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ సి. రాజగోపాలాచారిని కలుసుకుని ఈ విషయాన్ని స్వయంగా చర్చిస్తారు.

జులై 18 నాథ్‌పాయ్ మద్రాసు రాక

రాష్ట్రపతి పదవికి మూడవ అభ్యర్థిని నిర్ణయించుటనే సమస్యపై ప్రజాసోషలిస్టు పార్టీ, భారతీయ క్రాంతిదళ్ పక్షాన తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితో చర్చలు జరిపే నిమిత్తం ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ నాథ్‌పాయ్ ఈ 18న లేదీన మద్రాసు వస్తున్నారు.

ఈ మేరకు నిన్న రాత్రి శ్రీ కరుణానిధికి పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. గోరే, బి. కె. డి. అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్‌లవద్దనుంచి తంతి సమాచారం అందింది.

—:o:—

రెండురోజుల్లో కొత్త తాత్కాలిక రాష్ట్రపతి

న్యూఢిల్లీ, జులై 16: ప్రధాన న్యాయమూర్తి శ్రీఎం. హిదయతుల్లా తాత్కాలిక రాష్ట్ర పతి పదవి బాధ్యతలను స్వీకరించవచ్చునని ఇప్పుడు అంచనాతున్నారు. సూచనలు బట్టి తెలుస్తోంది.

తాత్కాలిక రాష్ట్ర పతి శ్రీ వి. వి. గిరి కేంద్రానికి, శుక్రవారంనాడుగాని రాష్ట్ర పతి భవనంనుంచి రక్షణశాఖ కాలనీలోని తమ కుమారునిగృహానికి మారవచ్చు ఆయనకుమారుడు శ్రీ భాస్కర్ ఆటో మొబైల్ పరిశ్రమలో పని చేస్తున్నారు.

భూమి కక్ష్యలో అపోలో-11

(1 వ పేజీ తరువాయి)

తమ యాత్రను ప్రారంభించారు.

363 అడుగుల ఎత్తుగా నిట్టి పున్న యీ సాటర్న్ రాకెట్ రోదసిలోకి దూసుకు పోవటాన్ని వేలాది ప్రజలు అపూర్వమైన అనుభూతితో తిలకించారు.

మూడు రోజుల పాటు యీ 'చంద్ర గాములు' ప్రయాణం చేసిన తర్వాత చంద్రునికి 69 మైళ్ల దూరంలో గల 'కక్ష్య'లోకి ప్రవేశిస్తారు.

నేడు రెండున్నర నిమిషాలలోనే రాకెట్ రోదసికక్ష్యపూర్తి అయింది. రెండవతంచప్రారంభమైంది. 10 లక్షల మంది దాకా ఈ దృశ్యాన్ని తిలకించారని అంచనా వేయబడింది.

ప్రేక్షకులలో మాజీ అధ్యక్షుడు లండన్ బి. జాన్సన్ కూడా ఉన్నారు.

అదివారం నాడు...

ఆదివారం నాడు, ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్‌లు ప్రధాన నౌక నుంచి 'చంద్ర పేటిక'లో నేరు చేస్తారు.

సౌకర్యపరుగు లాంటి ఆపరేటలో ఉండే ఈ "చంద్రనౌక" మీదనే వారు ఆ మర్నాటి ఉదయానికి—అనగా (భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి తర్వాత)—చంద్రుని పైకి దిగుతారు.

శాస్త్రజ్ఞుల కలలు పండే ఆ తరుణంకోసం వారు 25 లక్షల మైళ్ల సుదీర్ఘ యాత్రను చేస్తున్నారు.

చంద్రుని దేకేటందుకు అపోలో—11 మొదలు భూమికి ఒకటిన్నరసార్లు ప్రదక్షిణం చేయాలి. ఇందుకు 21న్నర గంటలు పడుతుంది. అప్పుడు సాటర్న్—మూడవ కీలకదశ ప్రారంభమవుతుంది.

రాకెట్ పేటి పిరి నౌక లక్ష్య ంకేసిపులోగా మిస్తుంటె అప్పటికి ఆ 'లక్ష్య'250801 మైళ్ల దూరంలో ఉంటుంది.

అపోలో—11ను తీసుకున్న సాటర్న్ రాకెట్ 11 నిముషాల 53 సెకనులలో అనగా 7—14 నిముషాలకు భూమికి 100 మైళ్ల ఎత్తున కక్ష్యలోకి ప్రవేశించింది.

ఆంధ్ర మంత్రుల రాజీనామాలు

బ్రహ్మానందరెడ్డిచే సేకరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి హైదరాబాద్, జులై 16:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి మధ్యాహ్నం తమ సహచర మంత్రుల దగ్గరనుంచి రాజీనామాలను తీసుకున్నారు.

రాజీనామాలు యిచ్చినవారిలో శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, శ్రీ ఎస్. చెంచురామనాయుడు, శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ, శ్రీ తానేటి పీరయ్యపులు, శ్రీ లోట రామస్వామి, శ్రీ రుద్రరాజు రాజలింగరాజు ఉన్నారు.

ముఖ్యమంత్రి 19 న పునర్నిర్మాణం చేయబోయే మంత్రివర్గంలో పూర్తి పీఠాన్ని పుండవానికి వారు తమ రాజీనామాలు రాసుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు బేగంపేట విమానాశ్రయంలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పను కలుసుకుని రాష్ట్రంలోని పరిస్థితులను, మంత్రివర్గ పునర్నిర్మాణాన్ని గురించి మాట్లాడారు. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కాసాని వెంకటరత్నం కూడా విమానాశ్రయంలో శ్రీ నిజలింగప్పకు స్వాగతం చెప్పారు.

కొత్త మంత్రి వర్గంలో చేరే యువ మంత్రులు సుశిక్షణం తీసుకోవలసిన అవసరంలేదు. ఎందువల్లనంటే వారుమంత్రులుగా పదవులను కొనసాగిస్తున్నారు గనుక కొత్త మంత్రివర్గంలో చేరని ఏమంత్రియైనా పన్న పక్షంలో వారి రాజీనామాలను గవర్నరు ఆమోదించవలసిన ముఖ్యమంత్రి తెలుపారు.

నేటి సాయంత్రం 6 గంటలకు ముఖ్యమంత్రి గవర్నరును కలిశారు.

శనివారం జరిగే మంత్రివర్గ పునర్నిర్మాణం రెండు దశలుగా జరుగుతుందని అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. జులై 19న కొందరు కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారు. కనువాత రెండవ దశలో మరికొందరుపస్తారు.

మొదటి దశలోనే 25 మంది ఉంటారని తెలుస్తున్నది.

మొరార్జి రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

నిర్ణయించడంలో కేంద్ర మంత్రివర్గంలో తీవ్రమైన చీలికలు వచ్చినవని వార్తలు వెల్లడైన తరుణంలోనే ఇలాంటి విచిత్ర పరిణామాలు సంభవించాయి.

1967 సార్వత్రిక ఎన్నికల అనంతరం శ్రీమతి ఇందిరాగాంధి ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో శ్రీ మొరార్జి ఉపప్రధాని పదవిని ఆర్థిక మంత్రిత్వశాఖను స్వీకరించారు.

కేంద్రమంత్రివర్గంలో మార్పులు సంభవించవచ్చునని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఏ. ఐ. సి. సి. సమావేశానికి ప్రధాని సమర్పించిన పత్రంలో ఆర్థిక విధానానికి సంబంధించిన పెక్కులాంశాలు వున్నవి. ఈ ఆర్థిక విధానాన్ని అమలు పరచడానికి నాందిగా శ్రీమతి గాంధి శ్రీమొరార్జి నుంచి ఆర్థికమంత్రిత్వ శాఖను హస్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎంప్లాయిమెంటు అండ్ ట్రెయినింగ్ శాఖ

క్రాఫ్ట్స్‌మన్ శిక్షణ పథకము

ఆంధ్ర ప్రాంతములో 1969 ఆగస్టునందు ప్రారంభింప జరగనున్న పారిశ్రామిక కళా సంస్థలందు ప్రవేశము

తేది 1—8—1969 నుండి ప్రారంభింపబడు క్రింద తెలుపబడిన ఇంజనీరింగ్ మరియు నాన్ ఇంజనీరింగ్ వృత్తులందు శిక్షణ పొందుటకు ఆంధ్ర ప్రాంతమునందలి అర్హులగు పారిశ్రామిక సంస్థలందు ప్రవేశము పొందుటకై, దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఇంజనీరింగ్ వృత్తులు

1. డ్రాఫ్ట్స్‌మెన్ (సివిల్).
2. డ్రాఫ్ట్స్‌మెన్ (మెకానికల్).
3. ఫిట్టర్.
4. ఎలక్ట్రీషియన్.
5. ఎలక్ట్రానిక్.
6. మెషీనిస్ట్ (కాంపోజిట్).
7. టర్నర్.
8. వైర్‌మెన్.
9. మెకానిక్ (రేడియో).
10. మెకానిక్ (ఇన్‌స్ట్రుమెంటు.)
11. స్టాటస్ మేకర్.
12. బిల్డింగ్ నిర్మాణము.
13. వెల్డర్ (గ్యాస్ & ఎలక్ట్రిక్).
14. మెకానిక్ (మోటార్ వెహికిల్).
15. మెకానిక్ (డీసెల్).
16. మోల్డర్.
17. ప్లంబర్.
18. షీట్ మెటల్ వర్కర్.
19. డ్రాఫ్ట్స్‌మన్.
20. కార్పెంటర్.

పై వృత్తులు ప్రవేశించు పారిశ్రామిక సంస్థలలో శిక్షణ పొందుటకు 5, 11, 12 & 16 నెంబరు కోర్సులు కేవు.

నాన్ ఇంజనీరింగు వృత్తులు:

21. కటింగ్ & టెయిలరింగు.

పారిశ్రామిక శిక్షణ సంస్థలు	కోరింపబడు వృత్తుల వరుస నెంబర్లు
1. బొబ్బిలి	2, 3, 4, 6, 7, 8 & 13
2. విశాఖపట్నం	2, 3, 4, 6, 7, 8, 13, 14, 17, 18 & 19
3. కాకినాడ	1, 3, 4, 6, 7, 8, 9, 10, 13, 14, 18, 19 & 21
4. ఏలూరు	3, 4, 7, 8, 13, 16 & 18
5. విజయవాడ	1, 2, 3, 4, 6, 7, 8, 13, 14 & 18
6. తెనాలి	2, 3, 4, 7, 8, 9 13, 14, 16, 18 & 19
7. నెల్లూరు	1, 3, 4 & 13
8. చిత్తూరు	3, 4, 7, 8, 13 & 18
9 ఫోన్	3 4, 7, 8, 13 & 19
10. అనంతపురం	2, 3, 4, 6, 7, 8, 13 & 14
11. శ్రీశైలం	3, 6, 7 13 & 19
12. కడప	3, 6, 7 & 13
13. వెంకటగిరి	2. 3, 6, 7, 8 & 13 (2వ నెంబరు తాత్కాలికము)

(1) అర్హతలు: 3, 6, 7, 8 & 13 నుండి 21 వరకుగల వృత్తులకు అభ్యర్థులు మెట్రిక్యులేషన్‌కు రెండవతరగతులకు క్రిందివరకు చదివివుండవలెను. లేక 8వ తరగతి కనీస అలవుండవలెను. అదనా కొత్త విద్యా విధానము ప్రకారము 10వ తరగతికి రెండు తరగతులు క్రిందివరకు లేక దానికి సమానము. అలాగేవృత్తిపై ఎస్. ఎస్. ఎల్. సి లేక 10వ తరగతి (కొత్త విధానము) పాసయినవారు. 100లో 35 శాతము మార్కులు పొందినవారు, 2వ తరగతి పైన పాసయినవారు, 3, 6 & 7 వృత్తులకు ప్రాధాన్యత చూపబడును.

(2) పైన పేర్కొనబడిన 1, 2, 4 5, 9, 10 మరియు 11 అందలి వృత్తులకు అభ్యర్థులు మెట్రిక్యులేషన్ లేక ఫైనల్ ఎస్. ఎస్. ఎల్. సి లేక ఎస్. ఎస్. ఎల్. సి లేక 10వ తరగతి (కొత్త విధానము) లేక దానికి సమానమైన పరీక్షయందు పైన్సు మరియు తెలుగు ఎలక్టివ్ సబ్జెక్టులుగా పరీక్ష అయివుండవలెను.

(3) నిర్ణయించబడిన కనీస విద్యార్హతలకంటే హెచ్చు అర్హతలు వారికి తగిన ప్రాధాన్యత నివ్వబడును.

(4) అభ్యర్థులు తమకు ప్రవేశార్హతనిచ్చు పరీక్షయందు పొందిన మార్కుల తేదీతో కూడిన సర్టిఫికేట్ కాపీని గజిటెడ్ ఆఫీసరుచే ఆటెస్టు చేయించి పంపవలెను.

మెట్రిక్యులేషన్ లేక 10వ తరగతి (కొత్త విధానము) పాసు కాని వారు 10వ తరగతులకు క్రింది వరకు నిర్ణయించిన అర్హతల ప్రకారము, వారికి అర్హతనిచ్చు ix వ viii తరగతుల పరీక్షయందు పొందిన మార్కులు తెలుపవలెను. మెట్రిక్ పరీక్షకు పైబడిన కోర్సులకు మరియు మెట్రిక్ పరీక్షకు ముందటి కోర్సులకు. దరఖాస్తులేవు అభ్యర్థులు, తమ తమ్మిక క్రమమునుపరించి, ఒకే దరఖాస్తులో తాము అర్హతనిచ్చే పరీక్షయందు పొందిన మార్కులు తెలుపవలెను. అదేగా మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షమార్కులు తెలుపవలెను. దానితోపాటు 9వ తరగతి ఉత్తీర్ణత పరీక్ష మార్కులు కూడా తెలుపవలెను. మిడ్ సెకండరీ అభ్యర్థులు XI వ తరగతియందు ఉత్తీర్ణులై వచ్చిన అది మెట్రిక్యులేషన్‌కు సమానముగా గుర్తింపబడును.

(5) తమ దరఖాస్తు ఫారములకు అభ్యర్థులు (పురుషుడు/స్త్రీ) తమ పాస్‌పోర్టు సైజు ఫోటోను గజిటెడ్ ఆఫీసరుచే ఆటెస్టు చేయించి, జతచేసి పంపవలెను.

గమనిక: పాస్‌పోర్టు సైజు ఫోటోను మరియు మార్కుల సర్టిఫికేట్ కాపీ జతపర్చి పంపని దరఖాస్తులు యోగ్యకారణములు లేవలతో నిరాకరింపబడును.

వయస్సు: అభ్యర్థుల వయస్సు 1—8—1969 నాటికి 15 మరియు 25 యేండ్ల మధ్య వుండవలెను. హెచ్చు వయోపరిమితి సడలింపబడవచ్చును.

1. షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు 28 యేండ్ల వరకు.
2. బర్మానుండి వలసవచ్చిన వారికి, తూర్పుపాకిస్థాన్‌నుండి వలసవచ్చిన వారికి 36 యేండ్ల వరకును, మాజీ సైనిక సిబ్బందికి 45 యేండ్ల వరకు.

రిజర్వేషనులు:

నిబంధనల ప్రకారము, షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగలవారికి, మాజీ సైనిక సిబ్బందికి, స్త్రీ అభ్యర్థులకు, తూర్పు పాకిస్థాన్‌నుండి కొత్తగా వలసవచ్చిన వారికి, పిలోస్ మరియు బర్మాలనుండి తరలింపబడినవారికి సీట్ల రిజర్వేషన్ యేర్పాట్లుగలవు.

ట్రెయినింగు ఉచితము. అర్హతలుగల ట్రెయినీలకు స్టైపెండు లివ్వబడును. షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు నెలకు రు. 45 వంతున మరియు నెలకు రు. 25/—వంతునగా, శిక్షణకు చేర్చుకొనబడిన అభ్యర్థుల సంఖ్యలో 1/3 వంతునకు పరిమితము చేసి ఇవ్వబడును.

అభ్యర్థులను ఎన్నుకొను విధానము:

ఇంటర్వ్యూ నిర్వహించబడిన అడ్మిషన్ కమిటీచే అభ్యర్థుల యోగ్యత జరుపబడును. అవసరమైనచోట, అభ్యర్థులు అవసరమైన పరీక్షకు మరియు ఇంటర్వ్యూకు తమ స్వంతఖర్చులతో హెచ్చుసుకు ముందుగా, కమిటీయెదుట హాజరుకావలసియుండును. దరఖాస్తు ఫారము ఉచితముగా పొందవచ్చును. దీనిని ప్రవేశము పొందగోరు ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్లనుండి ప్రిన్సిపాల్సునుండి స్వయముగా పొందవచ్చును. లేదా స్వంత ఆధ్రము, స్టాంపు అంగల కవరు అభ్యర్థనలకు జతపర్చి పొందవచ్చును. డైరెక్టర్ వద్దకాలకు పంపబడిన అభ్యర్థనలు అందుకొనబడవు.

భర్తీచేసిన దరఖాస్తు ఫారములకు పాస్‌పోర్టు సైజు ఫోటో మరియు కావలసిన సర్టిఫికేట్ల అటెస్టెడ్ కాపీలు జతపర్చి, వానిని ఆయా ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్లు ప్రిన్సిపాల్సుకు లేదా ట్రేడ్ తెలుపబడిన తేదీలోగా చేరునట్లు పంపవలెను. డైరెక్టరేటుకు దరఖాస్తులు పంపబడిన వానిని వెంటనే తిరస్కరించబడును.

ఆయా ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్సు దరఖాస్తులను అందుకొను ఆఖరు తేది 25—7—69.

బి. కె. మురళీధర్,
డైరెక్టర్.
ఎంప్లాయిమెంటు & ట్రెయినింగ్, హైదరాబాద్—4

IN THE THIRD COURT OF SMALL CAUSES, MADRAS.

S. No. 7034 of 68

T. Narayanan Nair : Plaintiff
T.R. Somasundaram Draughtsman, Office of the Director General of Naval Project, Vishakapatnam - 5. (A.P.) — Defendant

This is a suit under Order XXXVII of the Rules of this Court for recovery of Rs. 333—75 being the principal and interest due under two promissory notes dated 3-10-67 and 13-10-67 for Rs. 100 - and Rs 200 - respectively is posted for your appearance at 11 a. m. on 22—7—69.

K. R. KUMARAN,
Counsel for Plaintiff.

శ్రీశైల దేవస్థానము

శ్రీశైలం

తల నీలాల వేలము నోటీసు

శ్రీశైల దేవస్థానమువారు భక్తులు కత్తిరించి భక్తులచే రాబడిన తలనీలాలు ఈ క్రింద చూపబడిన ప్రకారం సదరు దేవస్థానం ఆఫీసువద్ద బహిరంగవేలము వేయబడును. కనుక పాటలో పాల్గొనదలచినవారు, 100లు డిపాజిట్టుగా కట్టి పాటలో పాల్గొనవచ్చునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఇతర షరతులు పాటకాలమందు తెలుపబడును.

వివరములు

1 తలనీలాలు—9'' పైన పొడవుకల్గినవి —2 కేజీలు
2 తలనీలాలు—6'' పైన 9'' లు లోపు పొడవు కలవి 102 కేజీలు
3 తలనీలాలు—6 లోపు పొడవులవి —90 కేజీలు

(సం) కె. మురళీధర్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

1969 ఆగస్టునుండి ఇంగ్లీషులో ప్రారంభింపబడనున్న జనరల్ నర్సింగ్‌కోర్సు ట్రెయినింగ్ నందు ప్రవేశము పొందగోరు స్త్రీ అభ్యర్థినులనుండి నిర్ణీతఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ దరఖాస్తులను తేది 31.7.69 వరకు, కింగ్‌జార్జి హాస్పిటల్— విశాఖపట్నం, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్— గుంటూరు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్— కర్నూలు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్—కాకినాడ, ఎస్. వి. ఆర్. ఆర్. హాస్పిటల్—తిరుపతి మొదలగు సెంటర్లలో అందుకొనబడును.

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి పరగనివి పంపబడినట్టియు, తేది 31—7—1969కి దరిమిలా అందుకొనబడినట్టియు దరఖాస్తులు గుర్తింపబడవు.

విద్యార్హతలు:

కనీసవిద్యార్హతలు:— ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., మెట్రిక్యులేషన్ లేక దానికి సమానము.

గమనిక: (1) నిర్ణీత విద్యార్హతల స్థానే విషయములో యోగ్యత లభించినవారు చూపబడవు.

(2) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యమీయబడును.

కడుమ్ము: ట్రెయినింగులో చేరునాటికి అభ్యర్థినులకు వయస్సు 17 యేండ్లకు తక్కువగాను, లేక 30 యేండ్లకు పైగాను వుండకూడదు.

గమనిక: ఈ కోర్సుకు అవివాహితులు, బాధ్యతలేని వితంతువులు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు.

నిర్ణీత దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్‌లను పైన తెలిపిన ట్రెయినింగ్ సంస్థల ప్రధానాధికార్లనుండి పొందవచ్చును. నిర్ణీత దరఖాస్తు ఫారములకై పంపు అభ్యర్థన అందు, అభ్యర్థి వయస్సు, విద్యార్హతలు, వివాహితులా, అవివాహితులా, వితంతువులా, అను విషయములు తెలుపుచూ, 4'' × 10'' పరిమాణం గల కవరునకు లేక 0—50 పైసల స్టాంపులు అంటించి స్వంత అడ్రసువ్రాసి, పై అభ్యర్థనతో జతపర్చి పంపవలెను. దరఖాస్తు ఫారము మరియు ప్రాస్పెక్టస్ ఖరీదు క్రింద అభ్యర్థినులు 0—25 పైసలను ప్రభుత్వ ఖజానాలో చేసియుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖాతాకు "XXIII మెడికల్ (బి) మిసెలేనియస్ రిసీప్ట్స్" అను శీర్షిక క్రింద జమకట్టి పొందిన చలానాను అభ్యర్థనకు జతపర్చవలెను. అభ్యర్థినులపై పోస్టులోగ్ కాష్ కౌంటర్లవద్ద డబ్బు స్వయముగా చెల్లించి, దరఖాస్తు ఫారము మరియు ప్రాస్పెక్టస్ పొందవచ్చును. పైన తెలిపినట్టి స్టాంపు అంటించిన కవరు, చలానా జతపర్చని అభ్యర్థనలు అప్పటికప్పుడే నిరాకరింపబడును.

గమనిక: దరఖాస్తు ఫారము మరియు ప్రాస్పెక్టస్‌ను, మనియార్డర్లు మరియు పోస్టల్ స్టాంపులు అంగీకరింపబడవు.

దరఖాస్తునకు కావలసిన సర్టిఫికేట్లన్నియు జతపర్చి, అభ్యర్థినులు శిక్షణ పొందగోరు ట్రెయినింగ్ సంస్థ ప్రధానాధికారికి, పంపవలెను.

తేది 1—7—1968 రిక్రూట్‌మెంటు నోటిఫికేషన్ సమరించి ట్రెయినింగుకు దరఖాస్తులు పంపియుండి, తమ దరఖాస్తులు రిజిస్టరైయున్నట్లు తెలియజేయబడియున్న అభ్యర్థినులువారు మరల దరఖాస్తు చేయనక్కర లేదు. వారిలో అర్హులైయున్నవారు, కావలసిన అర్హతలు వగైరా కలిగియున్నవారు, వారి కోసమే దరఖాస్తు ఆధారముగా ఎన్నుదు ఎన్నికకు గమనింపబడెదరు.

బి. భూషణరావు,
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్

ఎర్రంపల్లి సర్పంచ్ హత్యకేసు :

ప్రాసిక్యూషన్ సాక్షుల విషయం ప్రాథమిక చార్జిషీటులో తెలుపలేదు

సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు సాక్ష్యం

పిలూరు, జూలై 16: ఎర్రంపల్లి సర్పంచ్ గోపిరెడ్డి హత్య కేసు నిందితులలో మొదటి ఎర్రమ గోదావరి జిల్లా, పెద్దాపురానికి చెందిన శ్రీ సి. సుబ్రహ్మణ్యార్జునగారి పిటిషను విచారణ ప్రారంభమైనప్పుడు ఈ కేసు దర్యాప్తుచేసిన హైదరాబాద్ క్రైం బ్రాంచ్ సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. ఎస్. నరసింహారావుగారు క్రాసు పరీక్ష చేయబడిరి. వారిల్లా చెప్పారు.

నేను ఈ కేసు దర్యాప్తు చేయడంలో నాకు సబ్‌ఇన్స్పెక్టర్లు ఇద్దరివి, ఒక హెడ్‌కానిస్టేబుల్‌ను సహాయం తీసుకుని వచ్చాను. నాతో వచ్చిన సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ ఎం. జాబూరావు. వారు కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటరుగారికి సహాయంచేస్తూ యున్నారు. రెండవ సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ టి. ఆర్. కె. రాజు. మొదటివారు దర్యాప్తు చేశామునగాని నేను ప్రధాన దర్యాప్తు దారుణ. అవసరమైనప్పుడు స్థానిక పోలీసు సహాయం పొందుచుండేవాడిని నేను. నాకు కూపీ లుయ్యేందుకు కొంతమంది స్థానికులను నియమించాను. మీరు నియమించిన వారు ఆదివరకే ఈ కేసు దర్యాప్తులో సహాయం చేస్తున్నారనేది నిజంకాదు. ఈ కేసు వివరములు, ఈ కేసు విషయంలో దర్యాప్తు వివరములు నేనిచ్చుటకు వచ్చేప్పటికే వివరంగా పత్రికలలో ప్రచురింపబడ్డాయున్న విషయం నాకు తెలియదు. నేను దర్యాప్తు ప్రారంభించిన తరువాత నేను చేస్తున్నపని అంతాదినపర్యన్తం నికనూహారంగా చెండెంటుగారికి ఎప్పటికప్పుడుపంపించాను. నేను వచ్చేవరకి ఈ కేసుకుసంబంధించిన నల్గురువ్యక్తులు అప్పటికే పోలీసువారి స్వాధీనంలో ఉన్నారన్న సంగతి ప్రచురింపబడింది అన్న సంగతి నాకు తెలియదు. జ్యోతి పత్రిక విలేకరి ఈ విషయంలో సూపరింటెండెంటువారికి ఇంటర్వ్యూ చేసిన సంగతి నాకు తెలియదు. ఆ విలేకరితో నల్గురు వ్యక్తులూ అప్పటికే పోలీసు స్వాధీనంలో ఉన్నట్లు పోలీసు సూపరింటెండెంటువారు చెప్పిన సంగతి నాకు తెలియదు. ఆ విధంగా జ్యోతిలో ప్రకటింపబడినది నాకు తెలియదు. నేను వచ్చేవరకి 1వ నిందితుడు జుడీషియల్ రిమాండులో ఉన్నాడు. ఆ రిమాండు కాలము 2—1—69కి పూర్తి కానున్నది. అది మొదటి రిమాండు. రిమాండు విషయంలో ఏమి జరిగిందో నాకు తెలియదు. 2—1—69వ రిమాండుకాలము పూర్తి అయిన రోజున నేనే కోర్టుకు హాజరయ్యాను. ఆ నాడు ఈ కేసుకు సంబంధించిన కోరు రికార్డులను నేను చదవలేదు. నేనే విషయమై అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటరుగారితోకూడా ఏమీ మాట్లాడలేదు. ఈ కేసులో పెద్దిరాజును 14 డిశంబరునే అరెస్టు చేసినట్టు కోర్టులో ఆరోపణ ఉన్న సంగతి నేను వినలేదు. 1వ నిందితుడు దాఖలు చేసిన పిటిషను విషయంలో స్థానిక పోలీసు వార్కి 20—12—68వ, నేను రాసిన దానికి 1 రోజుపూర్వం నోటీసు యివ్వబడిన సంగతి నాకు తెలియదు. ఈ నోటీసు విషయం నాకు తెలుపబడలేదు. దీని విషయం నాకు తెలియదు. పెద్దిరాజు తల్లి వెంకమ్మను నేను స్వయంగా పరీక్షించలేదుగాని, నా సహాయకులద్వారా 21.12.69వ విచారించాను. పెద్దిరాజును 14—12—68 నాడే పోలీసువారు వశం చేసుకుని నానా యాతనలు పెడుతున్నారని ఆమె పిటిషను పెట్టిన సంగతి నాకు తెలియదు. ఈ అర్జీ విషయమై నాకెట్టి భోగట్టా అందజేయబడలేదు. దాని సంగతి నాకు తెలియదు. స్థానిక ఇన్‌స్పెక్టరు ఈ విషయమై రిపోర్టు ఒకటి పంపిన సంగతి నాకు తెలియదు.

ప్రశ్న:— మీరు స్థానిక పోలీసువారితో సంప్రదింపు ఈ కేసు విషయంలో సంప్రదింపులు చేసికోరా ?

జవాబు:— నేను ఈ కేసు డైరీపైన కేసు డైరీ చూపించలేదు' అని వ్రాయబడి ఉన్నది— ఆఖరుసారి రిమాండు కోరినపుడు నేను కోరు లో హాజరయ్యాను. ఆ రోజు నా కేసు డైరీ కోరు వారికి చూపించలేదు. ఆ రోజున కోరు వారి ఆర్డరులో ఆ రోజున కూడా కేసు డైరీ చూపించడంగాని, సాక్ష్యులు చెప్పిన వివరాలు కుప్తంగానైనా తెలపడంగాని, చేయబడలేదు. తిరిగి కేసు డైరీలు అన్ని దాఖలు చేయనిదే, రిమాండు పొడిగింపబడదని కోరు వారు ఉదహరించారు. మొట మొదట సారిగా ఆఖరుసారి రిమాండు కోరినప్పుడు చేశాను.

ప్రశ్న : మీ కేసు డైరి 1—2—69 వరకు కూడా, పూర్తిగా వ్రాయబడలేదనీ, 1—2—69నుండి 4—2—69 మధ్య ఇది అంతా వ్రాయబడిందనీ అంటున్నాను నిజమా కాదా ?

జవాబు : కాదు. : ఆచూకీ ఇచ్చినారని ఆఖరి వారి జ్ఞప్తిటు వ్రాశా

ప్రశ్న : ప్రాథమిక చార్జిషీటులో నలుగురు నిందితులున్నట్లు వ్రాయబడినదికదా పెద్దిరాజు అందు 3వ నిందితునిగా ఉదహరించబడినాడు.

జవాబు : అవును.

ప్రశ్న : ఈ కేసులో అప్రూవరుగు ఏర్పాటు చేయాలనే ఉద్దేశం మొదట ఎప్పుడు కలిగింది ?

జవాబు : నాకు మొదటిసారిగా 5—2—69వ కలిగింది. ఈ కేసులో ప్రత్యక్ష సాక్షి ఎవరూ దొరక నందున ఆ ఆలోచన వచ్చింది.

ప్రశ్న : ఈ విషయంలో పై అధికార్లకు తెలిపి వారి అనుమతి తీసుకున్నారా?

జవాబు : దర్యాప్తు అధికారిగా, ఈలాంటి నిర్ణయం తీసుకోడానికి నాకు పూర్తి అధికారం ఉంది. తరువాత పై అధికార్లకు తెలియచేశాను.

ప్రశ్న : ఎవరిని అప్రూవరుగా తీసుకోవాలో కూడా మీ పనిమీద మెదలిందా ?

జవాబు : అవును.

ప్రశ్న : అప్పటివరకు మీకు ప్రత్యక్ష సాక్షులు దొరుకుతారేమోనని ఆశ ఉండినది. ఆ రోజున పూర్తిగా పోయినదా ?

జవాబు : 5—2—69వ ఈ ఆలోచన కలిగింది.

ప్రశ్న : తరువాత రిమాండు రిపోర్టులో 2, 3 నిందితులతో ఎవరితో ఒకరికి జిల్లా మేజిస్ట్రేటుగారిచే క్షమాపణ ఇప్పించే విషయం ప్రయత్నించబడుతోంది అని వ్రాశారా ?

జవాబు : ఇద్దరునేరం వప్పుదలవాంగ్మూలం ఇచ్చారు కనుక, అలా వ్రాశాను.

ప్రశ్న : పెద్దిరాజు 14వ తేదీన పోలీసువారు స్వాధీనం చేసుకొన్నప్పటినుండీ, ఈ క్షమాపణ అనే ఎర అతని ముందు వేలాడదీయబడినది అనేది నిజమా ?

జవాబు : నేను ఈ కేసు దర్యాప్తు ప్రారంభించక పూర్వం ఏం జరిగిందో నాకు తెలియదు. నేను అరెస్టు చేసిన తర్వాత అలాంటిది జరుగలేదు.

అతను అరెస్టు కాకపూర్వం ఎక్కడున్నదీ నాకు తెలియదు. పెద్దిరాజు అరెస్టు కు కాని స్టేజులేసు నేనే వంపాను. అతనిని కనుక్కొని, నా వద్దకు తీసుకుని రావలెనని పంపాను. పెద్దిరాజును నా వద్దకు రావలెనని నోటీసు ఇవ్వవలెను.

ప్రశ్న : పెద్దిరాజు మీరు కబురంపినంత మాత్రాన మీ వద్దకు వస్తాడని అంత నమ్మకం ఉన్నదా ?

జవాబు : కానిస్టేబుల్‌ను వెళ్లి తీసుకురమ్మన్నాను.

ప్రశ్న : నిందితుడు అరెస్టు చేసే ముందు, అతనిని నిఘాలో ఉంచడం మామూలేనా ?

జవాబు : అవును.

ప్రశ్న : మీరు జిల్లామేజిస్ట్రేటుకు, నాగేశ్వరరావు, పెద్దిరాజులలో ఎవరికలువనా క్షమాపణ ఇవ్వవచ్చును అని వ్రాశారా ?

జవాబు : నేను వ్రాసినదానిలో నాగేశ్వరరావు విషయం కూడా ఉదహరించాను. 9—1—69వ కోర్టులో నాగేశ్వరరావు పెద్దిరాజు నేరంఒప్పుదల వాంగ్మూలంఇచ్చినప్పుడు నేను కోర్టుకు హాజరు కాలేదు. పెద్దిరాజు వద్ద నేను వాంగ్మూలం తీసుకొన్నాను. ఆ వాంగ్మూలం ప్రాథమిక విచారణ జరిగే వరకూ కోర్టువారికి పంపబడలేదు.

ప్రశ్న : పెద్దిరాజు 14—12—68 నుండి పోలీసు స్వాధీనంలోనే ఉన్నాడని, అతడు నేరంఒప్పుదలవాంగ్మూలం 4—1—69న ఇచ్చేవరకూ అతనిని బాధించారనీ, స్థానిక తాలూకా పోలీసులు, మీ తాలూకు తాసీదార్లు, ప్రతిదినమూ, అతడిని పోలీసు లాకప్‌లో కలుసుకుంటున్నారనీ, అతడు పెత్తబడి, మీ ఇష్టం వచ్చినట్లు చెప్పే వరకూ అతనిని రిమాండుకు పంపడం మీరు నిలుపుదల చేశారని అంటున్నాను నిజమేనా ?

జవాబు : కాదు.

నేను భోగయ్యశాస్త్రిని 2—1—69 వ తేదీన పరీక్షించాను. అతని వాంగ్మూలం మేజిస్ట్రేటు గారిచే రికార్డు చేయించాను. అలా చేయించేవరకూ, అతడు కూడా 1 వ నిందితునితోబాటు ఈ కేసులో నేరస్తుడని అనుమానించినది నిజం కాదు. అలా 164 స్టేట్‌మెంటు యిచ్చేవరకూ, అతనిని నిందితునిగా పెడ్తామని బెదిరించినది నిజం కాదు. భోగయ్యశాస్త్రి 1 వ నిందితునితో కలసి మెలసి ఉండేవాడని, అతనిని కూడా పరీక్షింపవలసి ఉన్నదని కోర్టువారికి రిపోర్టు చేశాను. అతడు 1 వ నిందితునికి దగ్గర స్నేహితుడని నాఅభిప్రాయము. దేవదాసును 21—12—68 తేదీన సాయంత్రం 7 గంటలకు పరీక్షించాను. అతని ఆచూకీ కనుక్కొని, పరీక్షించాను. 22—12—68 వ తేదీన విచారించిన సాక్ష్యులను కూడా ఎవరూ నా వద్దకు తీసికొనిరాలేదు. వారి ఆచూకీ కనుక్కొని విచారించాను.

ప్రశ్న : ఈ సాక్షులందరూ ఆనందరావు

(మిగతా 8 వ పేజీలో)

WANTED

వెల 1 కి 130/- రూ. మండి 180/- రూ. వరకు జీతముగల అగ్రికల్చర్ ఫీల్డ్ మ్యాన్ కి గేడు, లేక క్రాఫ్ట్ యిన్‌స్ట్రక్టర్ ఉద్యోగానికు శిక్షణ పొందే నిమిత్తము ఆంధ్ర గవర్నమెంటు జరుపు పరీక్షలకు నిమిత్తము 8వ క్లాసు పాస్ లేక S. S. L. C., మెట్రిక్యులేషన్ ఫెయిల్ అయినవారు లోయర్ గ్రేడుకు S. S. L. C., మెట్రిక్యులేషన్ పాస్ లేక P. U. C. ఫెయిల్ అయినవారు హైయర్ గ్రేడుకు శిక్షణపొందునిమిత్తం అభ్యర్థులు కావలసిన పరభాషలు కోరబడుచున్నవి. తెలుగు మరియు ఇంగ్లీషు భాషలందు శిక్షణ యివ్వబడును. ఉద్యోగము గ్యారంటీ. హాస్టలు మరియు మెంటర్ స్కాలర్ షిప్‌యోక్క అనుకూలములు గలవు. టయింగు కాలము 6 నెలలు. ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్‌లకు రు. 1/- M.O. పంపవలెను. Correspondent, S.C.E. College, Bellary, Registered by the Government, Phone 507.

ఈ2 హెచ్‌యమ్‌వి ట్రాన్సిస్టర్ రేడియోలలో ఎన్నుకోండి



హెచ్‌యమ్‌వి నిప్పర్
ట్రాన్సిస్టర్ పోర్టబుల్
2 బ్యాండ్, ఆల్ వేవ్ రేడియో
విశిష్టమైన ట్యూనింగ్ కంట్రోలుతో.
ఎంతో అభిలాష, ఎంతో గ్రాహ్యత.

హెచ్‌యమ్‌వి కాస్మాపాలిటన్
టేబిల్-టాప్ ట్రాన్సిస్టర్ రేడియో
అత్యుత్కృష్టమైన పెట్టు శక్తి, శబ్దము, లోనంతో పరిపోల్చునది.

శ్రోతల అభిలాష
హిస్ మాస్టర్స్ వాయిస్
సంగీతంలోను, శబ్దంలోను నైపుణ్యాలు

*కెన్ మ్యూజికల్ స్టోర్స్, పోర్టుగేట్, రాజమండ్రి. (పోన్: 594) *రేడియో హోమ్, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. *మాధవ అండ్‌కో., పార్కురోడ్ అండ్ గవర్నర్‌పేట, విజయవాడ. *విజయా స్టోర్స్, మెయిన్‌రోడ్, గుంటూరు. *శ్రీనివాస ఎలక్ట్రానిక్స్, 10, పి. వి. కె. నాయుడు బిల్డింగ్స్, గుంటూరు—1. *భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, మార్కెట్‌బాగ్, విశాఖపట్నం—2. *డి బ్రదర్స్, మెయిన్‌రోడ్, విజయనగరం. *ఎ. శ్రీరాములు, గ్రామఫోన్ ఎంపోరియం. మెయిన్‌రోడ్, విజయనగరం. *అట్టీ & గణేశ్వర్ రేడియో కంపెనీ, మెయిన్‌రోడ్, భీమవరం. *సుధా ఎలక్ట్రానిక్స్, స్టేషన్‌రోడ్, చీరాల. *విజయా ఎలక్ట్రానిక్స్, ట్రంక్‌రోడ్, ఒంగోలు. *దుర్గా వెంకటరమణయ్య, గ్రామఫోన్ మ్యూజిక్ హౌస్, శ్రీకాకుళం. *ఎస్. నరసింహారెడ్డి, పై. వి. స్ట్రీటు, కడప. *శ్రీ సత్యనారాయణ ఎలెక్ట్రికల్ స్టోర్స్, కోర్టువీధి, అనంతపూరు. *భీమారావు అండ్ కంపెనీ., ఎ. వి. ఆర్. మార్కెట్, తెనాలి.

అతునాతన ప్యాకరీ; ప్రపంచ ప్రఖ్యాతి బడసిన ఫ్రెంచ్ కంపెనీ లా సైల్ వెక్లాండ్‌తో సాంకేతిక సహయోగము; నిరంతరము క్రొత్త క్రొత్త మార్పులు, వివిధ బ్యాటరీ శ్రేణి. నమ్మకమైన సేవకు ఎస్టెలా బ్యాటరీ మీద మీరు ఆధారపడవచ్చు నంటే అతిశయానికి పోవడంకాదు.

ఎస్టెలా బ్యాటరీస్ లిమిటెడ్. బొంబాయి-19.

ఎస్టెలా
బ్యాటరీస్
అధిక శక్తి
అధిక ఉపయుక్తం

ఒక బ్యాటరీ మీద ఎస్టెలా పేరు 30 ఏళ్ళకు పైగా నమ్మిన పేరు

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు నామ సం. నిజాషాఢ శు. తదియ : 1969 సం. జూలై 17 గురువారం
గురు: తదియ: రా.2.19, ఆశ్లేష ప.11.6
వర్జ్యం : ప. 12.20 మొదలు 2.6వరకు.
1969 సం. జూలై 18 శుక్రవారం
శుక్ర: చవితి. తె. 4 01, మఘ : ప. 1.36
వర్జ్యము:రా.10.19మొదలు12.3 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మ పథము కిన్నన్
(మహాభారతము

శ్రీ విశ్వావసు నామ సం. నిజాషాఢ శు. తదియ
గురువారం

పార్లమెంటరీ బోర్డు నిర్ణయం - 3

—:o:—

రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోనేది లేదని శ్రీ గిరి గారు అంటున్నట్లు తెలుస్తున్నది. అదీగాక ఆయన ఈ వ్యవహారంలో అంతరాత్మ బోధనుబట్టి వ్యవహరిస్తున్నారు. అట్లా అని ఆయన ఒక ప్రకటన కూడా చేశారు: ఇప్పుడు వారికీ, వారి అంతరాత్మకు మధ్య అడ్డం నిలవవలసిన పని ఎవ్వరికీ లేదు. దేశంలో ఎవరైనా ఈ పదవికి నిలబడవచ్చు. నిలబడితారు గూడాను. వ్యక్తులసంగతి ఎట్లా ఉన్నా, అప్పుడే కొన్ని పార్టీలు తృతీయ అభ్యర్థిని నిలపడానికి ఆలోచనలు చేయడం జరుగుతూ ఉన్నది. ముఖ్యంగా భారతీయ క్రాంతిదళ్, ప్రజాసోషలిస్టు పార్టీలు ఈ విధంగా ఆలోచిస్తున్నాయి. స్వతంత్రపార్టీవారు గూడా ఏదో ఆలోచిస్తామంటున్నారు. కమ్యూనిస్టులు ఉన్నారే వారి పద్ధతే వేరు. వారు కాంగ్రెసు సంస్థలో గాలములు వేసుకు కూర్చున్నట్లు తోస్తున్నది.

ఈ పరిస్థితి ఇట్లా రూపు కడుతూ ఉండే కొద్దీ కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయం యొక్క ఔచిత్యం స్ఫుటమై బయటికి వస్తున్నది. ఎందుచేత నంగా ఇప్పుడు దేశంలో ఉన్న పరిస్థితిలో ఏ పార్టీ విస్తరణను ఆ పార్టీ చూచుకొంటున్న సందర్భంలో, కాంగ్రెసు పార్టీ వారి కోసం తాను జెంగండవలసిన అవసరం లేదు. పైగా ఈ అందరూ 1972 ఎన్నికల వ్యవహారాన్ని గూడా దృష్టిలో పెట్టుకొనే ఇప్పుడు వ్యవహరించడం జరుగుతున్నది. ఆ వ్యవహారాన్ని ఇక్కడే, రాష్ట్రపతి పదవికి అభ్యర్థిని నిర్ణయించడం దగ్గర ప్రయోగించి, ప్రస్తరణాన్ని ప్రారంభం చేయాలని ఈ అందరూ ఆలోచిస్తున్నట్లు తోస్తుంది. ఇప్పుడు ఏమిష్టి అభిప్రాయ సాధన సిద్ధాంతం ఇందులో భాగమే. అది కన్పిస్తూనే ఉంది. ఎందుచేతనంగా క్రిందటి సారి డా. జకీర్ హుసేన్ ఎన్నికనాడు లేని ఏమిష్టి అభిప్రాయసిద్ధాంతి ప్రేమ ఇప్పుడు కొన్ని ప్రతిపక్షాలలో అధికమై కన్పిస్తూ ఉన్నది.

ఈ దృష్ట్యా గూడా కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం సందర్భశుద్ధి కలిగింది అవుతున్నది. ఈ ఏమిష్టి అభిప్రాయాన్ని సాధించవలసిన పరిజనం కాంగ్రెసుకే అంతా ఎందుకు విధించాలి! ప్రజాస్వామ్యంలో ఏ పార్టీకి ఆ పార్టీ తన ఇష్టంవచ్చినట్లు నడుచుకోవచ్చు. తన ఇష్టం వచ్చిన అభ్యర్థిని నిర్ణయించుకోవచ్చు. అందుకోసం కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించుకొన్న అభ్యర్థిని గురించి విమర్శలు ముందులైనవి చేయవలసిన పని కన్పించదు. కాని ఆ విమర్శలు జరుగుతున్నాయి అంటే ఆ నిర్ణయం సవ్యమైనదని, ఆ నిర్ణయంవలన అవతలి పక్షాలలో అవ్యవస్థ ఏర్పడిపోయిందని స్పష్టంఅవుతూ ఉన్నది.

కాంగ్రెసు పార్టీ యొక్క పార్లమెంటరీబోర్డు చేసిన ఈ నిర్ణయం ప్రజాస్వామ్య ధర్మ నిహితమై బాధ్యతగల ఒక పార్టీ చేయగల, చేయవలసిన నిర్ణయంగాఉంది.అయితే కాంగ్రెసు పార్టీలో అధికసంఖ్యాకుల నిర్ణయాన్ని హర్షించలేని నాయకులు, ఆ నాయకుల అనుచరులు ఉండటం ఆ పార్టీ దురదృష్టం. ఏ పార్టీలో అల్పసంఖ్యాక వర్గం అధిసంఖ్యాకవర్గంమీద తన నిర్ణయాన్ని విధించాలనిచూస్తుందో ఆ నిర్ణయం జరిగిన తర్వాత గూడా ఆమోదించక దాన్ని మారిస్తేగాని లాభం లేదని అంటుందో; ఆ అనడంలో ప్రజాస్వామ్యధర్మేతరమైన ఉపాయాలకు దిగుతుందో, అప్పుడు అప్పట ఆ పార్టీ జాగ్రత్తపడవలసిన అవసరం ఏర్పడిపోతున్నది. ఎందుచేతనంగా, ఇది నియంతృత్వి ధోరణి మొదటి లక్షణం. ప్రజాస్వామ్యంలో మెజారిటీ చేసిన నిర్ణయం సరైనది కాకపోవచ్చు; కాని దాన్ని అప్పటికి ఆమోదించి వ్యవహరించవలసిన బాధ్యత ధర్మము అల్పసంఖ్యాక వర్గంమీద ఉంది. అంతేగాక బలాదిక్యతను సంపాదించుకొని, ఆ నిర్ణయాన్ని మార్చుకొగల అధికారం గూడా ఉంది. కాని ఇప్పుడు కాంగ్రెసులో ఒక వర్గం ఈ పద్ధతిని గాక, తిప్పిన్నమైన నియంతృత్వి లక్షణ లక్షితమైన పద్ధతినేగాక, పార్టీ శ్రేయస్సుకు భంగాన్ని కలిగించే, సమిష్టి అభిప్రాయ సిద్ధాంతి ప్రవచనానికి, అసలు కాంగ్రెసు ఎతినాన్ని కొరే ప్రతిపక్ష సిద్ధాంతాన్ని అవలంబించి వ్యవహరిందడం జరుగుతున్నది. దీని అర్థం ఏమిటంటే అట్టివారికి కాంగ్రెసు తమ ఆశయసాధనకు ఉపకరణమేగాని, పార్టీ కాదు అన్నదిగా చెప్పవలసి ఉన్నది. ఇది పార్టీ పద్ధతి ప్రజాస్వామ్యంలో నేగాక, పార్టీలో ప్రజాస్వామ్యానికి గూడా వేరుపురుగువంటి పద్ధతి. కాబట్టే కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఈ సందర్భంలో చేసిన నిర్ణయం, ఇటువంటి సర్వస్వీకృతాలను గృహస్థీకృతాలతోసహా తీర్మానం చేసుకోడానికిగాను చేసుకొన్నదివలె తోస్తుంది. అందువల్లనే, రాష్ట్రపతి పదవికి అభ్యర్థి నిర్ణయించడం విషయంలో పార్లమెంటరీ పార్టీ అనుసరించిన పద్ధతి, చేసిననిర్ణయంగూడా ఉచితమై, దేశంలో ప్రజాస్వామ్య ధర్మ రక్షణకు, తగినదై ప్రశస్తి వహిస్తున్నాయి. ఈ నిర్ణయం యొక్క ఔచిత్యముల మీదనే కాంగ్రెసు పార్టీ భవిష్యత్తు, దేశం భవిష్యత్తుగూడా ఆధారపడి వుంది.

భారతీయ వికాస్ దళ్‌ల ఏర్పాటు

కేంద్ర విద్యామంత్రి సూచన

న్యూఢిల్లీ, జూలై 16:

అమెరికా శాంతి బృందాల ఎద్దతులలో నిరుద్యోగులయిన ఎట్టబద్రులతో భారత్ వికాసదళ్ ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు విద్యామంత్రి డా. వి. కె. ఆర్. వి రావు ప్రతిపాదిస్తున్నారు.

అవకాశాన్ని అంతర సూచనలతోపాటు లూ ప్రతిపాదనకూడా ఆయన చేస్తున్నారు. భారత్‌లో విద్యార్థులలో అశాంతి సమస్యపై ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని సూచనలు త్వరలో సమర్పించనున్నారు.

ఆదివాసుల, హరిజనుల జీవన పరిస్థితులు మెరుగుపరచే కార్యక్రమం, కమ్యూనికేషన్లు మెరుగుపరచ, యితర అభివృద్ధి కార్యక్రమాలు వికాసదళ్‌కు అప్పగించాలని డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు సంకల్పిస్తున్నారు.

విద్యావంతులయిన యువకులను మూడు సంవత్సరాలపాటు దళ్‌లో అప్రెంటిస్‌లుగా ఉంచాలి. వారికి స్టయిఫండ్ యిస్తారు. మూడు సంవత్సరాలు అయిన తరువాత వారిని కేంద్రరాష్ట్రపరిపాలనావ్యవస్థలోకితీసుకోవాలి

ఉన్నత విద్యా సంస్థలపై పత్రికి తగ్గించడానికి గుమస్తా ఉద్యోగాలకు యోగ్యతలను ప్రభుత్వం తగ్గించాలని డాక్టర్ రావు ప్రతిపాదించారు. అసామాన్యమైన ప్రతిభగల విద్యార్థులను సరాసరి ఉద్యోగాలలోకి తీసుకోవడానికి మార్గాంతరం ఆలోచించాలన్నారు.

పనికి సంబంధించిన కేంద్రాలు నెలకొల్పాలి. వివిధ ప్రాంతాలలో వాటిని ప్రారంభించాలి. యువకుల స్వశక్తిపై ఆధారపడే వారు దానికి నైపుణ్యం గణించాలి. వ్యవసాయం, హస్తకళలు, సాంకేతికశిక్షణ, మొదలయినవి వారికి కలుగచేయాలి. ఆ కేంద్రాలు కూడా ఉద్యోగాలు కలుగచేసేవిగా ఉండాలి.

అలాంటి కేంద్రాలవల్ల మధ్యతరగతి ఉద్యోగాలకోసం పత్రికి పడిగట్టుతుపడని ఆయన భావిస్తున్నారు.

గుమాస్తా ఉద్యోగాలపట్ల విద్యార్థులలో నిర్వేదవర్తి నైమ్ముఖ్యం కలిగించాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేదిగా ఉండాలని డాక్టర్ రావు యోచిస్తున్నారు.

పరీక్షా విధానం, పాఠ్యాంశాలకుసంబంధించిన అంశాలను విశ్వవిద్యాలయ విరాళాల సంఘంవారు పరిశీలిస్తున్నారు. అందుకు సంబంధించి ఉపసంఘాలను నియమించారు. పాఠ్యపుస్తకాలను కూడా తగువిధంగా మార్చవలసిఉంది.

మొదటితరం విద్యార్థులు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలనుంచి వస్తారు. వారి సౌకర్యార్థం విశ్వవిద్యాలయ కేంద్రాలు గ్రంథాలయ సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

ఈ సూచనలు కొన్నింటిని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులతో డాక్టర్ రావు సంప్రతించారు. విద్యార్థిసంఘాలను ఏర్పాటుచేస్తారు. విద్యార్థులపై క్రమశిక్షణాధార్య తీసుకున్నపుడు తమకు న్యాయము జరిగిందన్న అభిప్రాయాన్ని వారికి కలుగచేయాలి.

—:o:—

రాష్ట్రపతి ఎన్నికకు బ్యాలెట్ పత్రాలు

న్యూఢిల్లీ, జూలై 16 : నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తికాగానే రాష్ట్రపతి ఎన్నికకు బ్యాలెట్ పత్రాలను గులాబిరంగు అక్షరపద్ధతిలో ఆభ్యర్థులకు పంపిస్తారు. ఎన్నిక ఆగస్టు 16న జరుగుతుంది.

అక్షరపద్ధ బ్యాలెట్ పత్రాలు పార్లమెంటు సభ్యులకు గులాబిరంగు శాసనసభ్యులకు ఇస్తారు.

1967లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలోకూడా గులాబి, అక్షరపద్ధ రంగు బ్యాలెట్ పత్రాలను వినియోగించారు. రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి వోటర్ల జాబితాను చిరునామాలను ఎన్నికల సంఘం ప్రచురించింది. దాని ఖరీదు 10 రూపాయలు. నామినేషన్ల దాఖలుకు జూలై 24 ఆఖరు తేదీ.

"దిగ్భ్రాంతి కలిగించే వార్త"

(వ పేజీ తరువాయి)

జమ్మదని ఆయన పేర్కొన్నారు.

వాణిజ్యవర్గాల దిగ్భ్రాంతి

ప్రధానిలోక్రిశాఖస్థితారం,శ్రీమొరార్జీ దేశాయ్ రాజీనామా వార్తలు బొంబాయిలోని వర్తక, వాణిజ్య,బ్యాంకింగ్, రాజకీయ వర్గాలను దిగ్భ్రాంతి కలిగించాయి. ప్రధాని అకస్మాత్తుగా గైకొన్న ఈ చర్య బ్యాంకుల జాతీయీకరణకు భూమిక కావచ్చునని వారు అన్నారు.

దేశంలో పెద్ద రాజకీయ సంక్షోభం, కాంగ్రెస్ పార్టీలో చీలికలూ సంభవించవచ్చునని వారు భావిస్తున్నారు. కాంగ్రెస్-పార్టీ, దేశం 'పెద్ద సంక్షోభాన్ని' ఎదుర్కొనవలసి వస్తే వారు అన్నారు.

ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌ని ఆర్థిక శాఖనుంచి విడుదల చేయడంవల్ల బ్యాంకింగ్, వాణిజ్య వర్గాలలో అశాంతి ఏర్పడుతుందని, భారతీయ బ్యాంకుల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. కె. ఎస్. నారిమన్ చెప్పారు. క్షీణిస్తున్న కాలంలో ఆర్థికమంత్రిగా శ్రీ దేశాయ్ అద్వితీయమైన కృషి చేశారని ఆయన అన్నారు.

అయితే ప్రధాని నిర్ణయం ప్రధానంగా రాజకీయమైనదని ఆయన పేర్కొన్నారు. అంతకన్నా ఎచ్చితంగా చెప్పడానికిది సమయం కాదని ఆయన అన్నారు.

పి. ఎస్. పి. బి. కె. డి. విలీనం చర్చలు

అసంపూర్తిగా ముగింపు

న్యూఢిల్లీ, జూలై 16 : ప్రజా సోషలిస్టు పార్టీ, భారతీయ క్రాంతిదళ్‌ల విలీనానికాశల గురించి ఇక్కడ జరుగుతున్న ద్వితీయఘట్టం చర్చలు నిన్న అసంపూర్తిగా ముగిశాయి.

చర్చల అనంతరం ఉభయ పార్టీల నాయకులు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ సాంఘిక, ఆర్థిక సమస్యలపై తమ ఇరువురి అభిప్రాయాలు ఒక విధంగానే ఉన్నాయని, ప్రజాస్వామ్య సోషలిస్టు సంఘటితత్వం లక్ష్యం విషయంలో చేరువలో ఉన్నామని తెలిపారు.

పి. ఎస్. పి. తరపున శ్రీ ఎస్. జి. గోరే శ్రీ ప్రేమ్‌భసిన్, శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ, శ్రీ నాథ్‌పాయ్, శ్రీ సురేంద్ర మోహన్‌లు, బి. కె. డి. తరపున శ్రీ చరన్‌సింగ్, శ్రీ ప్రకాశ్ వీర శాస్త్రి, శ్రీ తకల్‌మల్‌జైన్, శ్రీ ఉదిత్ నారాయణ శర్మలు చర్చల్లో పాల్గొన్నారు.

భారత్, అమెరికాల మధ్యకొత్తసహకారం

అమెరికన్ నాయకులతో దినేష్‌సింగ్ చర్చల ఫలితం : అభిజ్ఞవర్గాల భావన

వాషింగ్టన్, జూలై 16:

భారత విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ అమెరికన్ నాయకులతో జరిపిన చర్చలవల్ల రెండు దేశాల అధికార వర్గాలవారు సంతృప్తి వెల్లడించారు. భారత్ అమెరికా సంబంధాలలో నూతన సహకారానికి అవకాశాలు కలవని భావిస్తున్నారు.

శ్రీ దినేష్‌సింగ్ అమెరికా అధ్యక్షుడు చెప్పారు.

నిక్సన్‌తోను, విదేశాంగమంత్రి విలియమ్ రోజర్స్‌తోను సుప్రధాన పూర్వకంగాను, నిర్మాణాత్మకంగాను చర్చలు జరిపారు. ఈ చర్చలు ఫలప్రదమైనవి అని ఆయన తెలిపారు.

భారత నాయకులలో ఒకరు ఒకసారి వచ్చినంత మాత్రాన ఏ సమస్య పరిష్కారం కాదని లేదా విధానాలు, వైఖరులలో మార్పు రాదాలని ఉభయ వర్గాలవారు అన్నారు.

నిక్సన్ భారత్ పర్యటన గురించికూడా దినేష్‌సింగ్ ఇక్కడి అధికారులతో సంభాషణలు జరిపారు.

అమెరికా సైనికసహాయం: దినేష్‌సింగ్ విముఖత

ఆసియా దేశాలపట్ల అమెరికా వైఖరి మారాలని, ప్రాంతీయంగా ఆర్థిక సహకారానికి అమెరికా సహకరించాలని, అక్కడి నూతన జాతీయ శక్తులను గుర్తించాలని శ్రీ దినేష్ సింగ్ నిన్న ఇక్కడి నేషనల్ ప్రెస్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

అమెరికా సైనిక సహాయం చేయడానికి గాని, లేదా సైనిక సంధులను ఏర్పాటుచేయడానికి ఆసియాలోని బ్రిటిష్ వలసలలో కీలుబొమ్మ ప్రభుత్వాలకు సుదృఢత ఇవ్వడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ఆయన ఆయన స్పష్టం చెప్పారు.

భారత్—అమెరికా, భారత్—రష్యా సంబంధాలు, రాష్ట్రపతి ఎన్నిక విషయంలో కాంగ్రెసుపార్టీలో తలెత్తిన విభేదాలు మొదలయిన అంశాలపై పత్రికలవారు అడిగిన ప్రశ్నలకు శ్రీ సింగ్ సమాధానాలు

బి. ఇడి. శిక్షణ కళాశాల

ఆగస్టునుంచి నాగార్జున సాగర్‌వద్ద ప్రారంభం

నాగార్జునసాగర్, జూలై 16 : నాగార్జున సాగర్‌వద్దగల భవనాలను విద్యాశాఖ డైరెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి ఇటీవల తనిఖీ చేశారు. ఆనకట్ట పరిసర ప్రాంతం విద్యా సంస్థలకు తగినదిగా ఉన్నదన్నారు. 1969 ఆగస్టునుంచి 350 మందితో బి. ఇడి. శిక్షణ కళాశాలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

జూనియర్ కళాశాల మంజూరు చేయవలసిందిగా విద్యార్థుల తలిదండ్రుల సంఘం వారు వినతిపత్రం సమర్పించారు. నాగార్జున సాగర్‌వద్ద అల్లరులు లేనందున పాటశాలలు ప్రారంభించాలని కూడా వారు కోరారు. విషయాన్ని పరిశీలిస్తామని డైరెక్టరు చెప్పారు.

—:o:—

ప్రధాన న్యాయమూర్తిగా జె. సి. షా

న్యూఢిల్లీ, జూలై 16 : న్యాయమూర్తి శ్రీ జె. సి. షా రేపు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తారు.

నేడు ప్రచురించబడిన కోర్టు కాజలిస్టులో ఈ విషయం వెల్లడి అవుతోంది.

శ్రీ పిదయతుల్లా, ప్రస్తుతం హేసింగ్స్ రోడ్లో తాము ఉంటున్న భవనంలోనేఉంటూ, రాష్ట్ర పతి భవనంలో తాత్కాలిక రాష్ట్ర పతి విధులను నిర్వహించవచ్చు.

ఆంధ్రపత్రిక

తుఫాన్ బాధితులకు సహాయ నిధి

ఏప్రిల్ 16వ తేదినుంచి 4 రోజులపాటు నెల్లూరు, గుంటూరు, కృష్ణా, గోదావరి, నెల్లూరు జిల్లాలను బ్రహ్మాండమైన తుఫాను దెబ్బకు గురిచేసి, పరిసరదేశాలు సంభవించి అపారమైన నష్టం వాటిల్లినది. చేతికి వచ్చిన పంటలు చేతికందకుండా దెబ్బతినిపోయాయి. పశువులు, జనులు అనేకం నష్టం సంభవించింది. ఇళ్లు కూలిపోయినవి అనేకమంది నిర్వాసితులైనారు. ఈ విధంగా తుఫాను వలన బాధ రాష్ట్రాన్ని ఆవరించింది. ఈ బాధకు లోనైనవారికి ఎవరికి తోచినట్లు వారు సహాయం చేయడమే నూతనదనిపించిన ధర్మం. అందుకుగాను ఆంధ్రపత్రిక తుఫాను బాధితుల సహాయార్థం నిధి ప్రారంభం చేసినది. బాధలో ఉన్న తోటి మానవులకు తోచిన రీతిని సహాయం చేయడం పుణ్యకార్యం. సకల అంతర్జాతీయ ప్రజలకేకాక, యావద్భారత ప్రజలుకూడా ఈ పుణ్యకార్యంలో పాలు పంచుకుని తమ ధర్మాన్ని నిర్వహించగలరని మనవి చేస్తున్నాం. ప్రతి విరాళము పంపినవారి పేరుతోసహా ప్రకటించబడుతుంది. విరాళాలు మొత్తాలను ఆంధ్రపత్రిక 7 సంబంధిత చిరునామా: ఆంధ్రపత్రిక—31 గాంధీ నగర్, న్యూఢిల్లీ—1 గాంధీనగరం, విజయవాడ—3 గాంధీ సెంటర్ పంపుగలరు.

చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు వాటిపై 'ఆంధ్ర పత్రిక్స్ రిలీఫ్ ఫండ్' అని వ్రాసి, కేరాఫ్, మేనేజరు, ఆంధ్రపత్రిక అని వ్రాయగలరని అభ్యర్థన.

16—7—69 వ తేదిన ఆంధ్రపత్రిక విజయవాడ కార్యాలయానికి అందిన విరాళములు:—

టి. కామేశ్వరరావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్	10—0
కొండపల్లి సూర ప్రకాశరావు	1—00
దొడ్డా సాంబయ్య, వరంగల్	10- 0
ఫీల్డ్ మెషినరీ సప్ డివిజన్ యూనిట్,ఎన్.అన్నవరం	145—00
ఆకుర్తి సూర నారాయణ, విజయవాడ	7- 00
మొత్తం	1,44,366.03

డిటెన్యూలు: సుప్రీంకోర్టు తాత్కాలిక స్టే

(వ పేజీ తరువాయి)

హైకోర్టు తోసివేయడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుకొన్న ప్రత్యేక దరఖాస్తుపై విచారణ ... కోర్టు నాలుగు రోజుల క్రిందట వాయిదా వేసింది.

కోర్టులో తాము హాజరు కాకుండానే తమ హెబియస్ కార్పస్ అర్జీలను విచారించాలని డిటెన్యూలు కోరినట్లయితే, హైకోర్టు ఆదరభాస్తులను విచారించవచ్చునని సుప్రీం కోర్టు పేర్కొన్నది.

కారణాలు తెలుపుతూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును ప్రత్యేక అనుమతి కోరే దరఖాస్తు జతపర్చనందున, ఆ ఉత్తర్వును దాఖలు చేసే వరకు అర్జీపై విచారణను వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలియజేసింది. ఈలోగా డిటెన్యూలను హైకోర్టులో హాజరు పర్చాలన్న ఉత్తర్వుపై తాత్కాలిక స్టే మంజూరు చేయబడుతున్నదని సుప్రీంకోర్టు వివరించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ శ్రీ నిరేన్‌డే తమ వాదన వినిపిస్తూ, హైదరాబాద్ మినహా మిగతాప్రాంతాలలో డిటెన్యూలను హాజరుపర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, హైదరాబాద్‌లో శాంతిభద్రతల పరిస్థితి హీనంగా ఉన్నదని తెలిపారు.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 61 (3)వ అధికరణాన్ని ఉదహరిస్తూ, హైకోర్టు ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతంలోనైనా సమావేశమై హెబియస్‌కార్పస్ అర్జీని విచారించవచ్చునని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తును విచారించడానికి సుప్రీం కోర్టు అంగీకరిస్తే టిటెన్యూలను సుప్రీం కోర్టులో హాజరుపర్చడం జరుగుతుందని ఆయన చెప్పారు. పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నందున, వారిని కోర్టులో హాజరుపరిస్తే శాంతిభద్రతలు సమస్య రాగల అవకాశం ఉన్నందున ప్రభుత్వం సే ఉత్తర్వును కోరుతున్నదని ఆయన వివరించారు.

డిటెన్యూల న్యాయవాది శ్రీ సి. కె. దఫ్తరి జోక్యం చేసుకుంటూ, హైదరాబాద్ మినహా మరెక్కడకు తీసుకువెళ్లినా తమ ప్రాణాలకు మరింత ప్రమాదం ఉన్నదని డిటెన్యూలు భయపడుతున్నారని తెలిపారు.

వివారణ ఎక్కడ జరపాలో హైకోర్టు నిర్ణయించుకోవలసిందిగాని, ఈ కోర్టు కాదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

హైకోర్టు ఉత్తర్వు న్యాయబద్ధమైనదే అయినప్పటికీ సుప్రీంకోర్టు దానిపై పరిశీలన జరిపే ఏలున్నదా అని న్యాయమూర్తి శ్రీ జె.ఎం. షెలాట్ అటార్నీ జనరల్‌ను అడిగారు.ఉత్తర్వు ఉచితానుచితాలను సుప్రీంకోర్టు పరిశీలించవలసిలేదా అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ నిరేన్‌డే సమాధానమిస్తూ, ఉత్తర్వు న్యాయబద్ధమైనదేనని,దాని జోక్యం చేసుకొనే అధికారం సుప్రీంకోర్టుకు ఉన్నదని, ఈ కేసు ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా సుప్రీంకోర్టు ఆ అధికారాన్ని అమలుపర్చడం అవసరమని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్ జనరల్ శ్రీ వి.వి. సుబ్రహ్మణ్యం తమ వాదన వినిపిస్తూ, డిటెన్యూలను హైకోర్టులో హాజరుపర్చవలసిన బాధ్యత ప్రభుత్వానిదేగా ఇబ్బందులు అని విన్నవించారు.

అరెస్టయిన సదర మంది డిటెన్యూలలోను 14 మందిని కోర్టులో హాజరు పర్చడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని, కాని డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ, మరి 20 మంది డిటెన్యూలను హాజరుపర్చడం ఎటి పరిస్థితుల కోసమో పొడగించాలని అడ్వొకేట్ జనరల్ కోరారు.

ప్రధాన న్యాయమూర్తి కలుగజేసుకుంటూ, వాటిపై సంబంధించిన ఇబ్బందుల కారణంగా సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం సాధ్యం కాకపోయినప్పటికీ, వాస్తవాలపట్ల అంతర్యంలో వ్యవహరించకూడదని పేర్కొన్నారు.

డి.డి.టి. పుట్టుకురుపు వ్యాధికి దారి తీస్తుందా ?

బోస్టన్, జూలై 16 : డి.డి.టి. మలేరియా వ్యాధినుంచి ప్రపంచాన్ని రక్షించడానికిఉపయోగపడుతున్నదా లేక భారతదేశ వారిని మరింత రోగగ్రస్తులుగా చేసే 'టైం బాంబు' వలె వినియోగపడుతున్నదా ? అనే మీమాంస ఇప్పుడు బయలుదేరింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన 22వ మహాసభ మొన్న ఇక్కడ ప్రారంభమైనప్పుడు డి.డి.టి. ఫలితాలపై శాస్త్రజ్ఞులు గ్రంథకర్తలతో చర్చించారు.

అండోనేసియా ప్రతినిధి డాక్టర్ జాలి ఎస్. సరోసా ఇలాచెప్పారు :

"డి.డి.టి. వంటి సమస్యపైన మందు, స్వల్ప వెలగల మందు మరొకటి కనుగొనబడేవరకు, పైగా డి.డి.టి వల్ల సంభవించగలవని భావిస్తున్న దుష్ఫలితాలు పూర్తిగా తెలియనంతవరకు మలేరియా వ్యాధి నిషేధం ఉన్న దేశాలలో ప్రజలు పేద దశలోనే మలేరియావల్ల మరణించడానికి బదులు, పుట్టుకురుపు(కాన్సర్ వ్యాధి)తో జనిపోవడమే మేలుగని నేను భావిస్తున్నాను"

డి.డి.టి.ని జంతువులపై ప్రయోగించి చూడగా నాల్గవ లేదా అయిదవ తరంలో ఉద్భవించే సంతానానికి అది లోనే కాన్సర్ వ్యాధి జనించగలదనీ రుజువైనదని నెదర్లాండ్స్ ప్రతినిధి పేర్కొన్నారు. డి.డి.టి. వాడకాన్ని స్వీడన్ నిషేధించవచ్చని, తమ దేశంలో కూడా త్వరలోనే దీన్ని నిషేధించగలమని ఆయన చెప్పారు.

1955 లో ప్రపంచ ఆరోగ్య మహాసభ మెక్సికోలో జరిగింది. మలేరియా నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తముగా చర్యలు తీసుకోవాలని ఈ మహాసభ తీర్మానించింది. వెదేళ్లలో లక్ష్యాన్ని నెరవేర్చాలనికూడా గడువు పెట్టింది. కాని దాదాపు 15 సంవత్సరాల అనంతరం ఈ మహాసభకు హాజరైన ప్రతినిధులుమాట్లాడుతూ,లక్ష్యం దాదాపు నెరవేరినా ఆశించిన ఫలితాలు అనుకూలంగా ఉన్నవన్న అభిప్రాయం వెల్లడించారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎమ్.జి. కాండా (బ్రెజిల్ ప్రతినిధివారితో మాట్లాడుతూ ఇలా చెప్పారు

"డి.డి.టి. వాడకాన్ని నిలిపివేయడానికి గల స్పష్టమైన కారణాలు తెలియలేదు. కాబట్టి ఇప్పట్లో మానమని ప్రమాదం ఉన్నట్లు కనిపించడం లేదు. దీన్ని నిషేధించడం కొన్ని దేశాలకు సులభం కావచ్చు. కాని ఇతర దేశాలకు ముఖ్యంగా మలేరియావ్యాధి ప్రబలంగా ఉన్న దేశాలకు మాత్రం ఈ చర్య పూర్తిగా అసాధ్యం"

—:o:—

ముఖ్యమంత్రితో గురుమూర్తి, నారాయణరెడ్డి సమావేశం

హైదరాబాదు, జూలై 16 : నిన్న ఢిల్లీలో నామాలు ఆమోదించబడిన మంత్రులు శ్రీ బి. వి. గురుమూర్తి, శ్రీ కె. వి. నారాయణరెడ్డి, ఈ నేడు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నారు.

లైన ఇతరులు ప్రాణాలకు నష్టం కలిగిందని ఆయన విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ఇప్పటి పరిస్థితిలో, మొత్తం తీసివేసి, సైనిక బలగం ఉన్న డిటెన్యూలను అక్కడకు తీసుకువస్తే సంఘటనలను అరికట్టవచ్చేయడం సాధ్యం కాదని ఆయన చెప్పారు.

శ్రీ దఫ్తరి జవాబిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధింపునకు అనుకూలమైన వాతావరణం ఉందని వివరించారని పేర్కొన్నారు.

ఆరెస్టయిన సదర మంది డిటెన్యూలలోను 14 మందిని కోర్టులో హాజరు పర్చడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని, కాని డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ, మరి 20 మంది డిటెన్యూలను హాజరుపర్చడం ఎటి పరిస్థితుల కోసమో పొడగించాలని అడ్వొకేట్ జనరల్ కోరారు.

ప్రధాన న్యాయమూర్తి కలుగజేసుకుంటూ, వాటిపై సంబంధించిన ఇబ్బందుల కారణంగా సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం సాధ్యం కాకపోయినప్పటికీ, వాస్తవాలపట్ల అంతర్యంలో వ్యవహరించకూడదని పేర్కొన్నారు.

తుఫాన్‌బాధితులకు రు2.28కోట్లగ్రాంటు

గుంటూరు జిల్లాకు రెండవ దఫా రాష్ట్ర ప్రభుత్వంచే విడుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూలై 16 : గుంటూరు తుఫాన్ బాధితులకు పునరావాసం, తదితర కార్యక్రమాల నిమిత్తం ప్రభుత్వంనుంచి రెండవ దఫాగా రూ. 2.28 కోట్లు అందినట్లు కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం తెలియజేశారు.

ఇందులో రూ. 64 లక్షలు తుఫాన్‌బాధితులకు, రైతులకు గ్రాట్యుటీ చెల్

పార్లమెంటరీ బోర్డు నిర్ణయం మారదు

నిజలింగప్ప ప్రకటన: గిరి పోటీవల్ల ఆందోళన

ఉపరాష్ట్రపతి పదవికి గిరి రాజీనామా ఇచ్చే సూచన

న్యూఢిల్లీ, జూలై 16: శ్రీ వి. వి. గిరి రాష్ట్రపతి పదవికి అభ్యర్థిత్వాన్ని దాఖలు చేయడానికి ముందు తమ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయవచ్చునని తెలుస్తోంది. అయితే రాజ్యాంగం ప్రకారం శ్రీ గిరి రాజీనామా చేయనవసరం లేదు. ఒక వేళఆయన రాజీనామా యిస్తే రాష్ట్రపతి విధులను భారత ప్రధాన న్యాయమూర్తి నిర్వహిస్తారు. ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉంటుంది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా నిన్న శ్రీ గిరిని కలిసికొన్నారు.

——o:o——

భూగర్భ జల వినియోగం

హైదరాబాదులో దక్షిణాది రాష్ట్రాల అధికారుల సమావేశం

మద్రాసు, జూలై 16 : ఇరిగేషన్ నిమిత్తంనియోగించేటందుకుభూగర్భస్థ జలాలను వెలికితీసేటందుకు గల మార్గాలు అవకాశాలు హైదరాబాద్‌లో జరిగే దక్షిణాది రాష్ట్రాల అధికారుల సమావేశంలో చర్చింపబడతాయి.

ఈ సమావేశం త్వరలో జరుగనున్నది. దీనిలో గొట్టపుబావుల నిపుణుల సంస్థభూగర్భ సర్వేశాఖ అధికారులు, కేంద్ర అధికారులు కూడా పాల్గొంటారు.

రాష్ట్రాలన్నీ కూడా తమ తమ ప్రాంతాలలోభూగర్భస్థ జలాలకుగల అవకాశాలకు చెందిన సమాచారం యావత్తు సేకరించాలని కోరడం జరిగింది అని కేంద్ర ఆహారశాఖ సహాయమంత్రి గురుపాదస్వామి అన్నారు.

చెందనక్కరలేదని వివరణ

సంజీవరెడ్డి విజయానికి అవసరమైన చర్యలు తీసుకోగలమని వెల్లడి

బెంగుళూరు, జూలై 16:

రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా శ్రీ సంజీవ రెడ్డిని నిలబెట్టాలని పార్లమెంటరీ బోర్డు చేసిన నిర్ణయం ఖచ్చితంగా అమలుజరుగుతుందనీ దీనిని తిరుగబడటం కాని మార్పు చేయటంగాని జరుగబోదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నిన్న యిక్కడ ఉద్ఘాటించారు

దాన్ని మార్చటం గాని పునః పరిశీలన చేయటంగాని జరుగదు. అలాగేఅమలు చేయటం జరుగుతుంది అని ఆయన అన్నారు.

ఏ క్షణంలోనైనా ఢిల్లీ వెళ్ళవలసివెళ్ళడానికి వీలుగా వుండే నిమిత్తం తమ విశ్రాంతి కార్యక్రమాన్ని రద్దు చేసుకుని, నందిహిల్స్ నుంచి ఆయన యిక్కడకు వచ్చివేశారు.

శ్రీ గిరి అభ్యర్థిత్వం దుష్ట్యా శ్రీ రెడ్డి గెలుపుకు ఏమైనా యిబ్బంది కలుగుతుందా అన్న ప్రశ్నకు శ్రీ నిజలింగప్ప తమ పార్టీ అభ్యర్థికి ఘనవిజయం రాగలదని తామునమ్ముతున్నామని అన్నారు.

నేడు శ్రీ గిరి పోటీ నిర్ణయం చేత ఏ మాత్రం ఆందోళన చెందటం లేదు. మా అభ్యర్థి విజయం తథ్యం అనుకుంటున్నాను అని ఆయన అన్నారు.

అనుకున్న ప్రకారమైతే ఆయన సోమవారం నాటికా ఢిల్లీ వెళ్లవక్కరలేదు.కాని ప్రస్తుత పరిస్థితుల్లో అవసరమైతే రాజధాని చేరుకొనేటందుకు వీలుగా ఆయన మొన్నరాత్రే నంది హిల్స్ నుంచి యిక్కడకు వచ్చేశారని ఆయన సన్నిహిత వర్గాల వారు వెల్లడించారు.

బోర్డు నిర్ణయాన్ని తిరుగదోడాలనే ప్రయత్నాలు, జరుగుతున్నట్లు తమకేమీ తెలియదని, పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు శాసన సభా పక్ష నాయకుడు శ్రీ సిద్ధార్థశంకరరాయ్ ప్రతిపాదనసంగతికూడాతమకేమీ తెలియదని కాంగ్రెసు అధ్యక్షులు అన్నారు.

కొన్ని సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శ్రీ సంజీవరెడ్డిపై చేసిన కొన్ని విమర్శలు దుష్ట్యా బోర్డు నిర్ణయాన్ని పునః పరిశీలించాలని పశ్చిమ బెంగాల్ ప్రతిపక్షపైన కాంగ్రెసు నాయకుడు శ్రీ శంకర్‌రాయ్ చేసినట్లు చెపుతున్న ప్రతిపాదన గురించి తమ కేమీ తెలియదని ఆయన అన్నారు.

బెంగళూరు పత్రికావిలేఖరుల గోష్ఠిలో శ్రీమతి యందిరాగాంధి ప్రత్యేకించి బోర్డు నిర్ణయం పై చేసిన వ్యాఖ్యలను శ్రీ నిజలింగప్ప దృష్టికి తెచ్చిఆమె పరిశీలనను వ్యాఖ్యానాలను బోర్డుపరిగ్రహించనున్నదా? అన్న ప్రశ్నకు అవి అన్నదానినంతటినీ బోర్డు పరిగణనలోకి తీసుకోడం జరుగుతుందని కాంగ్రెసు అధ్యక్షులు జవాబు చెప్పారు.

తాజా పరిణామాల దుష్ట్యా పార్లమెంటరీ బోర్డు ప్రత్యేక సమావేశమేదైనా ఏర్పాటు చేయటం జరుగుతుందా ? అన్న ప్రశ్నకు శ్రీ నిజలింగప్పలేట్లు పరిస్థితులన్నీ

"నా గ్రహబాధ మేమి?"
ఉచిత ప్రతులకు వ్రాయండి.
పోస్టు బాక్సు నెం. 1688
సికింద్రాబాద్—3. A P

సవరణ ప్రకటన

మద్రాస్‌నందు స్టేషనుకు సమీపమునగల అరుణాచలముల హోటల్ భవనం విక్రయం చేయుటకై తేది 14—7—69 ఆంధ్రపత్రికయందు ప్రకటింపబడినది పొరపాటు తెలుపుటకు వివరిస్తున్నాం. P. S. Bashyam 103. Poonamallee High Road. Madras—10.

నిరుద్యోగులకు అవకాశములు

లక్ష రు. 600 మీదగాని లే ఇండియన్ సివిల్ కమిషన్ పైవగాని ఆర్టు టీచర్లు టీచర్లు టీచర్లు. షర్టులు & పాంట్‌గుడ్డల ఫ్రీయిన్ లెప్ట్‌టెనెంట్ లకు వగైరాలకు అర్హులు పొందుటకు ఇండియా అంతటా నిజంగా పనిచేయు మా ఉచిత సలహా కాపీలకు, పోస్టు విడువుగా కాపీలకు వ్రాయండి.
ARVIND AGENCY (4)
P. Box 1408, Delhi.

పిల్లలచదువులు
శ్రీ గిరిజాగైడును
3, 4, 5 తరగతులకు
ప్రతి తరగతికి అర్థసిద్ధి గ్యారంటీ నేడే పొందండి!

తెల్ల వెంట్రుకలు

"పలితారి" ఆయుర్వేద ఔషధములతో తయారైన హేరాయిల్ అనాలంలో తెల్లబడిన వెంట్రుకలను నలుపుగనం కలిగించి, శాశ్వతంగా నల్లపరచును. వెంట్రుకలను రాలనీయదు. కంటిచూపునకు వెదడునకు కూడా చాలా మంచిది. ధర సీసా రు. 10. ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి.
Krishna Chandra Vaidya
(A.P.H.) P. O. Katrisarai (Gaya)

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్

ప్రపంచ ప్రఖ్యాత "నేషనల్—70" 3 బ్యాండ్ ఆల్ వరల్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ వెలకు రు 10/- వంతున చెల్లించే పద్ధతిపై పొందండి. ప్రతి గ్రామానికి పట్టణానికి పంపగలము. వివరములకు:
Japan Agencies (10)
P. B. 1194, Delhi—6.

శ్రేష్ఠమైనది + ధర తక్కువైనది
అమర్‌కోస్
ప్యూర్ గ్లూకోస్ పవుడర్
శీఘ్ర శక్తి బలమునకు
50, 100 & 450 గ్రా. పాకెట్లు
అమ్సో: పో. బా. 518, మద్రాసు-3. పో. బా. 16460, హైదరాబాదు-16

శ్రీ మోహన్ డిక్షనరి
ఇంగ్లీషు—తెలుగు 572 పేజీలు కలది
పాకెట్ సైజు ఫుల్ క్యాలికో వెల రు 2—25
శ్రీ మోహన్ ప్యాస్ "కీ" లు
3 నుండి 10వ తరగతి వరకు
అన్ని సబ్జక్టులకు అభింపసను.
3వ తరగతి రు. 1—25
4వ తరగతి రు. 1—50
5వ తరగతి రు. 2—00
—: ముఖ్య గమనిక :—
లెక్కలకు కూడా మోహన్ ప్యాస్ "కీ"లు లభించును. 7, 8, 9, 10 తరగతులకు శ్రీ మోహన్ చెప్పు పేరర్సు కూడా కలవు
శ్రీ మోహన్ వ్యాకరణ మందారము
8, 9, 10 తరగతులకు, వ్యాకరణం పంపిన్సు అలంకారాలతో సహా
శ్రీ మోహన్ బుక్ డిపో,
పొట్టిశ్రీరాములు రోడ్డు, విజయవాడ—1

ఎర్రంపల్లి సర్పంచు హత్యకేసు

(సివ పేరి తిరువాయి)

కోటేశ్వరరావు అనే కమ్యూనిస్టు ప్రముఖుల పేరు పెట్టి కొన్ని విషయాలు చెప్పారు.

జవాబు : అది నిజంకాదు.

ప్రశ్న : రావుపాలెం వెళ్ళినప్పుడు 23—12—68 రాత్రి నిక్కరు దొరుకుతుందని వెళ్ళారా ?

జవాబు : దొరుకుతుందని వెళ్ళలేదు.

గోపిరెడ్డి పొదోనాగెటివు 22—12—68న తేదీన నాపేరన్నది. అప్పటినుండీ నా ఎకౌంటులో ఉన్నది. ఆ నెగెటివుయొక్క ఫోటో ఆ లోజునే గోపిరెడ్డి సోదరునికి తీసికొన్నాను. ఆ ఫోటో విలకపాడుమడిగలోని జర్జీ వాండ్లకు మాత్రం చూపించాను. ఈ నెగెటివ్ హైదరాబాద్ పారెన్సిక్ నిపుణునికి, సూపర్ ఇంపోజిషన్ నిమిత్తం పంపే ముందు గుంటూరు పారెన్సిక్ నిపుణుని వద్దనుండి రిపోర్టు వచ్చినది. ఆ రిపోర్టులో జీవిత ప్రమాణంగల ఫోటోకాపులేనిది అనిఆమె వ్రాశారు. 2వ నిపుణునికింపంపే ముందు కోర్టువారికి తెలియచెప్పి, అలా పంపవలసిన అవసరం కోర్టువారికి లేదు. కోర్టువారితో సంప్రదించలేదు.

2వ నిందితుని తరపున క్రాసు పరీక్షలో సాక్షి సెంట్రలు హోటలు యజమాని వద్ద పశపర్చుకున్న నెగెటివుకు రశీదు ఇచ్చినందున సంవాయితీ నామా వ్రాయలేదు.

దీనితో కేసులో సాక్షుల విచారణ ముగిసింది.

1వ నిందితుడు జర్జీగారడిగిన ప్రశ్నలకు, తన వద్ద పనిచేసేవారి పాలెపుర పెద్దిరాజు కాదు, తాడేపల్లి పెద్దిరాజు అనే మాదిగ తల్లి వాస్తవ్యుడు. నా బావమరిదికి 33 ఎకరాలు ముద్దతు క్రయం చేసినది, నా ఇల్లు తాకట్టు పెట్టినది నిజమే. మా తాలూకు నగలు తాకట్టు పెట్టినది నిజమే—ఆంధ్ర బ్యాంకుకు పెట్టిన దరఖాస్తును, సంతకాలను నేను గుర్తించలేకుండా ఉన్నాను. గోపిరెడ్డి 10 వేలు ఇచ్చిన సంగతి నిజంకాదు అన్నారు.

తరువాత అతనిపై నేరం విషయంలో సాక్షులు చెప్పిన విషయాలు నిజం కాదు అన్నారు. తరువాత 14—12—68న, కమ్మల ఆనందరావు, నిమ్మగడ్డ ఇన్నయ్య, కూనేరావులు నన్ను పట్టి ఇస్తే పోలీసువారు అరెస్టు చేశారు. నన్ను స్టేషనుకు తీసుకొని వెళ్ళేసరికి పెద్దిరాజు, నాగేశ్వరరావు అక్కడ ఉన్నారు. తరువాత ఆ రోజే సత్యంను అరెస్టు చేసి తీసుకుని వచ్చారు. మొదట నాగేశ్వరరావును అప్రూవరుగా తీసుకొందామనుకున్నారు. తరువాత పెద్దిరాజును చాలా బాధించారు. అప్రూవరు అప్రూవరును చేస్తామని ఆశపెట్టి క్రింది కోర్టులో అబద్ధం సాక్ష్యం ఇప్పించారు. సబ్‌జైలులో పోలీసువారువచ్చి ముద్దాయిలతో మాట్లాడేవారు. 9—1—69న పెద్దిరాజు తల్లి టెలిగ్రాములు ఇచ్చినది. తరువాత నిందితుడు ఈ కేసు వార్తలు పడిన పత్రికలు, టెలిగ్రాంలు దాఖలు చేశాడు. తనకు సాక్షు లెవరూ లేరు అన్నారు.

2వ నిందితుడు బోడ నాగేశ్వరరావును జర్జీగారు అతనిపై మా పబ్లిక్ నేరానికు సంబంధించి సాక్షులు చెప్పిన విషయమురించి ప్రశ్నించగా, ఆ నేరం తెలియదు. తాము నేరం చేయలేదు అని చెప్పాడు. గుర్తింపు ప్రదర్శనలో సాక్షులు నేరస్థుని గుర్తింపు విషయంలో తాము సబ్‌జైలులో ఉండగా కొందరు వ్యక్తులను తీసికొనివచ్చి వారికి తమర్తి బూసింగారనీ, ఆ మర్నాడు గుర్తింపు ప్రదర్శనలో ఆ వ్యక్తులు తమ్ము గుర్తించగలరనీ, వారెలా తమ్ము తెలియదని చెప్పాడు. 1వ నిందితులు మాదా తన వాంగ్మూలంలో పైవిధంగానే చెప్పాడు— 15—12—68న నన్ను గోరంట్లపై అలమూరు పంచెవద్దకు తీసికొనివెళ్ళారు. అక్కడ గోపిరెడ్డి సోదరుడు గోపిరెడ్డి తమం గుర్తించి సంగతి అక్కడ నిక్కుట బయటి దొంగిలి సంగతి తనకు తెలియదన్నాడు. ఇన్నయ్య బజారులోనికి వచ్చి నన్ను కార్యాలయం తీసికొని వెళ్ళాడు. అక్కడనుండి కొత్త పేటలోని కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు తీసికొని వెళ్ళాడు—

అక్కడ కూనేరావు, ఆనందరావు ఎర్రేరా కమ్యూనిస్టు నాయకులున్నారు. కూనేరావు నీకు ఉమామహేశ్వరరావు తెలుసా అని అడిగాడు. తెలియదన్నాను. సత్యం, పెద్దిరాజు తెలుసా అని అడిగాడు. తెలియదన్నాను. ఇన్నయ్య నీకంతా తెలుసు అన్నారు. తరువాత కూనేరావు, ఆనందరావు ఈరకంగా చెప్పుతావా లేదా అని కట్టి, విసనకర్రలో వేసి భీమవరంలోనికి వెళ్ళారు. భీమవరంలో నన్ను చంపివేస్తామని బెదిరించారు. నేను నా ప్రాణాలకు భయపడి, వారు చెప్పినట్లు చెప్పుతానని అంగీకరించాను. వారు నన్ను కారులో తీసికొనివచ్చి పోలీసు స్టేషన్‌కు తీసికొనివచ్చి అప్పగించారు. అక్కడ డిప్యూటీసూపరింటెండెంటుగారు ఇన్‌స్పెక్టరుగారు ఉన్నారు. నూకారావు, ఇన్నయ్యలు కూడా పైకి వచ్చారు. ఒక వెంకటరత్నయ్య కూడా ఉన్నారు. ఇన్‌స్పెక్టరుగారితో, వీరందరు ఇలా చెప్పమంటున్నారు. నాకేమి తెలియదయ్యా అని చెప్పాను నేనేమీ చెప్పలేదు. నూకారావు, దొరగారు ఇన్‌స్పెక్టరుగారితో ఏమి మాట్లాడారో నాకు తెలియదు. పోలీసువారు నన్ను మేడమీదికి తీసికొనివెళ్ళి కొట్టారు. వారి దెబ్బలను, కమ్యూనిస్టువారి వత్తిడికి తట్టుకోలేక నేను వారు చెప్పమన్నట్లు చెప్పాను. వారు వ్రాసికొన్నారు. కాని అది నా మనస్ఫూర్తిగా చెప్పినదికాదు. మేజిస్ట్రేటుగారు వ్రాసినదంతా నేను చెప్పాను. వారు ముందుగా నేనేమీ చెప్పనవసరంలేదనీ, నేను చెప్పినది నా మీదకే ఉపయోగించవచ్చు మొదలైనవన్నీ చెప్పారు. పోలీసువారికి రిపోర్టు యిచ్చినప్పటినుంచీ వారి స్వాధీనంలోనే ఉన్నాను. నాకేమి తెలియదనీ చెప్పినా, వారు నన్ను కొట్టి, తాడేపల్లి గూడెం, భీమవరం తీసికొని వెళ్ళి బాధించారు. వారు చెప్పినట్లుగానే చెప్పమని, అలా చెప్పితే నాకేమీ ప్రమాదం రాదనీ చెప్పినారు 20 రోజులు పోలీసు క్లబ్బులో నన్ను ఉంచినారు. ఆ ఇరవై రోజులూ పిటంలాగా చేర్చారు. వాకేమి చదువురాదు. అని చెప్పినా, చదువురాని పోయినా పరవాలేదు. మేము నేర్పుతాము. మేజిస్ట్రేటుగారు నిన్ను పోలీసువారు కొట్టారా నిన్ను అప్రూవరుగా పికోమ అని అంటారు. వారు ఏమి అడిగినా నీవు ఏమి చెప్పవద్దు. అప్రూవరుగా నిన్నునేకుంటాము. అన్నారు. అప్రూవరుగా అంటే ఏమి, నాకు తెలియదు అంటే అప్రూవరు అంటే కేసు ఉండదు. సాక్షిగా పికోంటాము అని అన్నారు. అలా చెప్పకపోతే నీ కాళ్ళు చేతులు నరుకొస్తాము అన్నారు. సర్కారు చెప్పే వస్తువులు కూడా నీ ఇంటి వాళ్ళు బయట ఉండి భయపెట్టినారు. ఇంతకు నేనే వాండ్ను చెప్పమన్నట్లు చెప్పారు.

3వ నిందితుడు చెప్పినట్లయితే జర్జీగారు నేనుకు గురించి సాక్షులు చెప్పి నేరం చేసినట్లు అని తనకేమీ తెలియదనీ, తాను నేరం చేయలేదనీ చెప్పారు. అనంతరం ఇలా చెప్పాను.

23—12—68వ తేదీన నన్ను అరెస్టు చేసినది నిజంకాదు. నన్ను 14—12—68న అరెస్టు చేసి, 1వ టవున్ స్టేషన్‌కు తీసికొని వచ్చారు. తరువాత 2 టవున్ పోలీసు స్టేషన్ కొన్నాళ్ళు, తరువాత పోలీసుక్లబ్బులో కొన్నాళ్ళు ఉంచి తరువాత సబ్ జైలులో పెట్టారు. నిందితులు తమ తరపు విచారించవలసిన సాక్షులు లేదన్నారు.

ఈ కేసులో వాదోపవాదాలు 15వ తేదీన జరుగు తాయి. స్వాని

ఆకాశవాణి

శుక్రవారం, జులై 18

హైదరాబాద్ ఎ
405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.35 భక్తి రంజని 7.15 గాంధి మార్గము 740 స్వర వల్లరి 7.45 స్తుతిమాల 7.55 సూక్తి ముక్తావళి 8.30 వాద్యగోష్ఠి

మ. 11.45 ఉన్నతర ప్రాథమిక పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 తరుణి మండలి 1.40 చిత్రసీమ

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయవార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల క్విడియోగోష్ఠి 7.15 కుటుంబ నియంత్రణపై కార్యక్రమం 7.30 చిత్రసీమ 7.45 రసమంజరి 8.15 రాగానుభవం 8.45 లలిత సంగీతం 9.15 చిత్రసీమ 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి
217.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగం సంగీత్ 7.00 ఖయాల్

మ. 2.00 వాద్య సంగీత్ 2.20 సుగం సంగీత్ 2.30 ఖయాల్

రా. 8.00 పరాటీ కార్యక్రమం 8.30 సుగం సంగీత్ 9.00 చిత్రపట్‌సే 10.00 ఖయాల్ 10.30 జన గణ మన.

విజయవాడ
357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 గాంధిమార్గం 7.45 పి. లక్ష్మి

మ. 11.45 ఉన్నతర ప్రాథమిక పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 తరుణిమండలి

సా. 5.30 పి. లక్ష్మి 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 లలిత సంగీతం 6.25 వ్యవసాయదారులకు 6.30 డి. పాండురంగరాజు 7.15 పంట పనులు 7.45 రసమంజరి 8.15 డి. పాండురంగరాజు 9.15 చిత్రతరంగిణి 9.30 ఎ. ఎల్. జాబిరాం 10.35 జన గణమన.

ఎ. డా-ను
416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.45 నాదస్వరం 7.30 గాంధి అంజలి 8.00 రాగం, తానం, పల్లవి 8.45 చిత్రగానం 9.15 టి. ఎస్. వేదాంతం 9.45 వాద్య సంగీతం 10.00 నాదస్వరం 10.30 మధుర సంగీతం

మ. 11.55 ప్రాంతీయ సెయిదిగల్ 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 పాఠశాలలకు 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

సా. 5.30 సంగీత పాఠము 5.45 పల్లి పై 6.30 వాద్య సంగీతం 6.45 శ్రోతల కోరికపాటలు 7.30 వ్యవసాయదారులకు 8.00 ప్రసంగం 8.15 విజయా సటరజన్ 9.15 వయులిన్ 10.30 చిత్రగానం 1.00 జన గణ మన.





ఇప్పుడు భారతదేశమందలి
ప్రీతైన పానీయం ఆకర్షింపవచ్చింది
కర్నూల్

మీరు దప్పిక గాని యున్నప్పుడు,
అలసిపోయి లేక వేడెక్కియున్నప్పుడు,
గోల్డు స్పాట్ తో మరల
నేద దీరి ఉల్లాసంగా వుండండి

గోల్డ్ స్పాట్

ఈ పట్టణాలలోకూడ తయారౌతుంది.
బొంబాయి . పూనా . సూరత్ . రాజ్‌కోట్ . అహమదాబాద్ . ఇందోర్ . బరోడా . హుబ్లి . కాన్పూర్ . జయపూర్ . బెనారస్ . హైదరాబాద్ . మద్రాస్ . ఆగ్రా . బెంగుళూరు . గోవా . విజయవాడ . రాయపూరు . భోపాల్ . ఢిల్లీ . విశాఖపట్నం . వారణాసి . రాజమహేంద్రవరం . చాందిపూర్ . లూధియానా.

M/S. RAYALASEEMA BOTTLING COMPANY PHONE: 375 OFFICE: 11-144, CHIDAMBARA RAO STREET, KURNOOL.
FACTORY: OPP. S. A. P. QUARTERS, BELLARY ROAD, KURNOOL.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada Editor : S. Sambhu Prasad.
Phone : Vijayawada 5667 & 5226.